
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 11, మార్చి 2023 | 16 పేజీలు


## బిజెపి, బిఆర్ఎస్
# రెండు ఒక్కటే



2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, గత ఎనిమిది సంవత్సరాలు కలిసి ఉండి డబ్బుల పంపకాలలో విభేదాలు రావడంతో ఇద్దరి మధ్యన కొంత ఘర్షణ వాతావరణం మొదలైందని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా శుక్రవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జగిత్యాల జిల్లా ప్రవేశించి చల్‌గల్ నుండి గాంధీనగర్, మంచినీళ్ల బావి, తీన్‌ఖనీ, టవర్ సర్కిల్, రాంబజార్ మీదుగా, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి పాదయాత్ర చేపట్టారు.

బిజెపి ఈడీ విచారణతో
సోనియాగాంధీని వేధించారు

సోనియాగాంధీకో న్యాయం కవితకో న్యాయమా..?

ఢిల్లీ లిక్కర్ కేసులో ఇంకా ఆలస్యం ఎందుకు..?

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే
ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తాం

రూ.5 లక్షలతో ఉచిత వైద్యం

రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ

రూ.2 లక్షల ఉద్యోగాలు, రూ.500కే గ్యాస్ సిలిండర్

6 నెలల్లో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం

ప్రజల కోసం
నిరంతరం పోరాట యోధుడు జీవన్‌రెడ్డి

జీవన్ రెడ్డి జీవితం తెరిసిన పుస్తకం

టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

## కబ్జా కోరల్లో
# కాల్వ



**రామగిరి, మార్చి10, ప్రభాతవార్త:** చివరి ఆయకట్టకు నీరందించేందుకు నిర్మించి రామగిరి మండలంలోని ఆదివారం పేట్, నవాబ్‌పేట్ గ్రామాల శివారులో గల ఎస్సారెస్పీ (డీపీ) కాల్వ కబ్జా కోరల్లో అక్రమణకు గురి చేస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదులు వెలువడుతున్నాయి. కొందరు సొంత వ్యాపారాల అభివృద్ధి కొరకు అక్రమంగా డీపీ కాల్వను పూడ్చారని రైతులు గుండెలు బాదుకుంటున్నారు. దీంతో బంగారు తెలంగాణలో రైతులను రాజు చేయాలన్న మఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశయాన్ని ఆవిరి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే డీపీ కాల్వకు దిగువనున్న రైతుల భూములను నీరు చేరక వందల ఎకరాల భూములు బీళ్లుగా మారుతున్నాయని రైతన్నలు గుండెలు బాదుకుంటున్నారు.

2 లో..

సిఎం ఆశయం రైతే రాజు ఆవిరైతుంది

## ప్రభుత్వ పథకాల అమలులో
# బ్యాంకర్లు సహకరించాలి

2లో...





2వ పేజీలో...

## కంటి వెలుగును సద్వినియోగం
# చేసుకోవాలి

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దృష్టి లోపాలను దూరం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం అల్గునూరులో, కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను జిల్లా కలెక్టర్ కర్ణన్ పరిశీలించారు.

## అట్టహాసంగా కిసాన్ ఫ్యాషన్ మాల్
# ప్రారంభం

భారీగా తరలివచ్చిన అభిమానులు



2వ పేజీలో...

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసి కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి అట్టహాసంగా ప్రారంభించారు.




# కబ్జా కోరల్లో కాల్వ

మొదటి పేజీ తరువాయి...

ఈ వ్యవహారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ శివారుల్లోంచి నవాబ్‌పేట్, ఆదివారంపేట్ గ్రామాల్లోని వ్యవసాయ భూములకు నీరందించేందుకు ఎల్4 ఎస్సారెస్పీ కాలువ ఉంది. ఈకాలువ నుంచి (డీపీ) పిల్లకాలువ వద్ద జరుగుతుంది. అయితే మండలంలోని నవాబ్‌పేట్, ఆదివారంపేట్ గ్రామాల్లో రైతన్న భూములకు గతంలోంచి ల్4 ఎస్సారెస్పీ (డీపీ) పిల్ల కాలువ నుండి అందుతుంది. అయితే ఇటీవలే కొందరు ఈకాలువను సొంత అభివృద్ధి కొరకు అక్రమంగా పూడ్చేస్తున్నారని దిగువనున్న రైతులు వాపోతున్నారు. దీంతో తమకు నీరందకపోవడంతో పాటు వేసిన బోర్లల్లో నీరు అడుగంటి తమ భూములు సాగుచేసుకోలేకా బూములు బీడ్లు మారుతున్నాయని దీంతో కడుపుకోత మిగిలుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతులు ప్రశ్నిస్తే అధికారి అవతారం...** ఎల్4 ఎస్సారెస్పీ కాలువ నుంచి వున్న (డీపీ పిల్ల కాలువను) కూడ్చిన ప్రదేశంలో దిగువనున్న పలువురు రైతన్నలు అడ్డుతిరిగి ప్రశ్నిస్తే సంబంధిత కాలువకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయా అని ఎదురు తిరగడంతో పాటు మీరు ఎవ్వరు నన్ను ప్రశ్నించేది అంటూ దురుసుగా ప్రవర్తించడంతో రైతులు చేసేదిమి లేకా గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరైతున్నారు. అయితే దీనిపై సంబంధిత అధికారులకు ఇటీవలే కొందరు రైతు సైతం ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. మరీ సంబంధిత అధికారులు ఈ కబ్జా కోరల్లో మునుగుతన్న డీపీ కాలువను గుర్తించి దిగువ రైతులకు నీరందించేలా చర్యలు తీసుకుంటారో, లేకా గుండెలు బాదుకుంటూ గుండెపోటుతో రైతులు మరణించాక పట్టించుకుంటారో వేచి చూడాలి.



**పరిశీలించి రైతులకు న్యాయం చేస్తాం..డీఈఈ**

సంబంధిత ఎల్4 ఎస్సారెస్పీ కాలువ నుంచి వున్న డీపీ పిల్ల కాలువను కూడ్చివేతపై డీఈఈ కొవ్వూరి రాజేందర్‌ను వివరణకు సంప్రదించగా ఇటీవలే తనకు ఫిర్యాదును రైతు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై వివరాలను సేకరించి డీపీ పిల్లకాలువ కూడ్చివేతపై పరిశీలనలు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరూ కూడా దృష్టిలోప సమస్యలతో బాధపడకుండా ఉండాలనే సదుద్దేశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే వయో వృద్ధులకు మొదట పరీక్షలను నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో కళాశాల విద్యార్థులు, సిబ్బంది కూడా పరీక్షలను నిర్వహించుకోవాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న వారికి శిబిరం ఏర్పాటు గురించి తెలియజేయాలన్నారు. అంతకుముందు ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, తహశీల్దార్లు కనకయ్య, సుధాకర్, అల్గునూరు కార్పొరేటర్ శారద రవీందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి...

**- నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష అన్నారు.డిసెంబర్ 2022కు సంబంధించిన త్రైమాసిక సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు తక్షణం రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు.జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి,డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.గత సమావేశంలో చర్చించిన అంశాలపట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు.జిల్లా వ్యవసాయ రుణాలకు సంబంధించి,1176 కోట్లు,వ్యవసాయ టర్మ్ రుణాలు 732 కోట్లు మంజూరు చేస్తూ,వార్షిక రుణ ప్రణాళిక కింద మొత్తం 2320 కోట్ల రుణాల్ని మంజూరు చేశామని వివరించారు.అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 4710 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు.అలాగే సూక్ష్మ చిన్న,మధ్య తరహా రుణాల కింద 217 కోట్లు,ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 195 మందికి మంజూరు చేశామని తెలిపారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 376 కోట్లు,పట్టణ ప్రాంత సంఘాలకు రూ.37.5 కోట్లు అందించామని తెలిపారు.జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.బ్యాంకర్లు స్టాండప్ ఇండియా స్కీం,డైరీ ఫార్మ్,ఫిషరీస్ పశుసంవర్ధక పథకాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి,ఆర్బీఐ ఎల్‌డివో అనిల్‌కుమార్,నాబార్డు డిడిఎం మనోహర్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ వంశీకృష్ణ,ఎస్బీఐ రీజినల్ మేనేజర్ ఫణిశ్రీనివాసులు,ఎఫ్ఎల్‌సీ,కోట మధుసూదన్‌లతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

ముందుగా మాల్‌ను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసి, మాల్‌లో అన్ని విభాగాలలో తిరిగి నిర్వాహకులు ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలను పరిశీలించారు. గత నెల రోజులుగా ప్రచారం చేయడం, హీరోయిన్ కోరుట్లకు రావడంతో పెద్ద సంఖ్యలో అభిమానులు, వినియోగదారులు తరలిరావడంతో వారినుద్దేశించి ప్రసంగించారు. ఫ్యాషన్ మాల్‌లో నేటి తరం ఫ్యాషన్‌కు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలున్నాయని, కిసాన్ ఫ్యాషన్ మాల్ కోరుట్లలో ఏర్పాటు చేయడం కోరుట్ల ప్రజల అదృష్టమన్నారు. నాణ్యతతో కూడిన అన్ని రకాల అందుబాటులో ఉన్నాయని, ఈ మాల్ ప్రారంభోత్సవానికి రావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం డీజే టిల్లు సినిమా సాంగ్‌కు హీరోయిన్ స్టెప్పులు వేయడంతో ప్రేక్షకులు కేరింతలు పెట్టారు. కిసాన్ ఫ్యాషన్ మాల్ అధినేత దన్‌పాల్ సూర్యనారాయణగుప్తా మాట్లాడుతూ తన 70ఏళ్లుగా వస్త్ర వ్యాపారంలో ముందుకు సాగుతున్నానని, మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రజలకు తక్కువ ధరల్లో అత్యంత నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కోవలోనే కోరుట్లతో పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలందించడానికై ఈ మాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలంతా ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ నిర్వాహకులు దన్‌పాల్ ఉదయ్, ప్రణయ్, వినయ్‌లతో పాటూ పట్టణ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.



# బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటే

మొదటి పేజీ తరువాయి...



అనంతరం కొత్త బస్టాండ్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పేరు చెప్పగానే జీవన్‌రెడ్డి గుర్తుకొస్తాడని జీవన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని భావితరాల యువకులు ముందుకెళ్లాలన్నారు.జీవన్‌రెడ్డి జగిత్యాల ప్రజల కోసం పోరాడే యోధుడని,ఆయన జీవితం తెరిసిన పుస్తకం అని అన్నారు.వచ్చే ఎన్నికల్లో 50 వేల పైన మెజారిటీతో గెలిపించి ఉన్నత స్థానంలో ఉంచే బాధ్యత జగిత్యాల ప్రజలదేనన్నారు.పాదయాత్ర చేసే సమయంలో నర్సింగాపూర్,చల్‌గల్,అంబారిపేట్ గ్రామాలకు చెందిన రైతులు మా భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలుపడంతో ఆశ్చర్యపోయానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేయడమే తప్పా,వేరే లేదని ఇప్పటికీ రోడ్లు,డ్రైనేజీలు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,అభివృద్ధితో పాటు ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు అన్ని రద్దు చేస్తామన్నారు.రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్లు ఆదాయం ఉన్నప్పటికీ నియోజకవర్గానికి రూ.20 లక్షల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా,నేటికి ఖర్చు పెట్టడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 3 వేల వైన్ షాపులు,60 వేల బెల్టు షాపులు ఏర్పాటు చేసి ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని పేర్కొన్నారు.18 సంవత్సరాల నుండి పార్లమెంట్‌లో ప్రతి విషయంలో సపోర్ట్ ఇచ్చి సిబిఐ,ఈడి,ఇన్‌కమ్ టాక్స్ వాళ్లను కాంగ్రెస్ వాళ్ల మీద కేసులు పెట్టి,సోనియా గాంధీని ఈడి విచారణకు పిలిస్తే ఒక్కసారైన సిఎం కెసిఆర్ ఎందుకు మాట్లాడలేదని మండిపడ్డారు.ఇప్పుడు లిక్కర్ కేసులో కవితకు ఈడి నోటీసులు పంపిస్తే తెలంగాణ ప్రజలు తప్పు చేసినట్లు ఆత్మగౌరవం అంటూ కవిత మాట్లాడడం సరికాదని అన్నారు.తెలంగాణలో కెసిఆర్ కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.ప్రభుత్వం వచ్చాక షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని చెప్పి రైతులను మోసం చేశారన్నారు.2024లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పేద ప్రజలకు ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తామని,రూ.5 లక్షలతో ఉచిత వైద్యం అందజేస్తామని,రూ.2 లక్షల రైతురుణమాఫీ చేస్తామని,సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,దీపం పథకం కింద రూ.500కే సిలిండర్‌ను అందజేస్తామని,అలాగే 6 నెలలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని అన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దళితబంధు డబ్బులు అవి దళితులకు సంబంధించినవేనని గతంలో వారికి ఖర్చు పెట్టాల్సి ఉండగా పెట్టకపోవడంతో మిగిలిన డబ్బులు ఇప్పుడు అందజేస్తున్నారని అన్నారు.నేను రైతు బిడ్డను,రైతు పక్షపాతిని,రైతు సమస్యలకై ప్రభుత్వం గద్దె దించే వరకు పోరాడుతానని అన్నారు.మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని,లిక్కర్ స్కాంలో కవిత వేల కోట్లు స్కాం జరుగడంతోనే ఈడి నోటీసులు ఇవ్వడం తప్పా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అన్నారు.మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతు సమస్యలు పట్టించుకోవడం లేదని,ధరణి పేరుతో సామాన్య ప్రజలను,రైతులను మోసాలు చేస్తూ,భూములను మార్చిడి చేస్తూ భూములను దోచుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామన్నారు.జీవన్‌రెడ్డి వంటి సీనియర్ నాయకులు ప్రజల సేవయే,రాష్ట్ర అభివృద్ధి మాత్రమే ఆలోచిస్తారన్నారు.వైఎస్సార్ కాలంలో అనేక నూతన పథకాలు ప్రవేశపెట్టామని,ఆ సమయంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్,టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్,నాయకులు గిరినాగభూషణం,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య, నాయకులు కమటాల శ్రీనివాస్,గాజుల రాజేందర్,గాజంగి నందయ్య, పుప్పాల అశోక్,దయాల శంకర్,మన్సూర్,పులి రాము, రమేష్‌రావు, చిట్ల అంజన్న,మైపాల్,కమల్,కోర్టు శ్రీను,వీరబత్తిని శ్రీనివాస్, రాజేందర్, పోరండ్ల సర్పంచ్ సద్యారాణిశ్రీనివాస్‌రెడ్డి,ఎంపిటిసి భూమారెడ్డి, రాధకిషన్‌రావు, జలేందర్, రమేష్‌బాబు,బట్టు సుధాకర్,గుండ మధు,లైశెట్టి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందుర్తిలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో శ్రీ ఆదిత్యాయ నవగ్రహ, మహాలక్ష్మి, భూలక్ష్మి సమేత నాభిశీల (బొడ్రాయి) శివపంచాయతన, ధ్వజ స్తంభ నూతన ఆలయ త్రయాహ్నిక ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హజరు కాగా సర్పంచ్ అంబాల సంధ్య రాణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పరిపాటి మహేందర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, పెద్దలు, అయ్యవార్లు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ..... గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పరిపాటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ ఎంపిపి గట్టు రమాదేవి శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, రమణారెడ్డి, గట్టు మహేష్, ఇందుర్తి గ్రామ అధ్యక్షులు కంకణాల మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు పూర్ణచందర్ రెడ్డి, అశోక్, సుమన్, కళ్యాణ్, మహేందర్, అనిల్, వార్డు సభ్యులు కృష్ణ, సమ్మక్క, కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ కొలుపు బొడ్రాయి మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు నాయుడు కాలనీలో వైభవంగా పోచమ్మ కొలుపు, బొడ్రాయి మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోచమ్మ కొలుపులో భాగంగా కాలనీలోని స్థానిక వినాయక మండపం భూదేవి సహిత బొడ్రాయి మహాలక్ష్మి, మైసమ్మ తల్లి, నాగులమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించారు. కాలనీ ప్రముఖుల సమక్షంలో వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య ఈ ఉత్సవం జరిగింది. వందలాది మంది మహిళలు మంగళ హారతులు, రాగి బిందెలో నీళ్లు, టెంకాయలు, బూడిద గుమ్మడి కాయలు, రస గుమ్మడి కాయలతో కుటుంబ సపరివారంగా వచ్చి పూజల్లో పాల్గొన్నారు. నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన అదే కాలనీలో నాగదేవుని దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠాపన చేశారు. ఉత్సవానికి సహకరించిన దాతలు మంచికట్ల దయాకర్, సాగి సంతోష్ రావులను కమిటీ సభ్యులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి, శశి కుమార్ కమిటీ నాయకులు, అధ్యక్షులు రంగు రాయమల్లు, ప్రధాన కార్యదర్శి అన్నారపు సంపత్ రెడ్డి, బర్ల రవీందర్, మహేందర్ రెడ్డి,



జగదీష్ చారి, తాటి సదానందం, మధూకర్, శశి కుమార్, బొడ్డు స్వామి, శివ, ఇతర కాలనీల ప్రముఖులు పారుపల్లి రాజలింగం, పెద్దపల్లి పోశం, ఆర్టీసీ కాలనీ శ్రీనివాస్, నీలం భిక్షపతి, పాడేపు తిరుపతి తదితరులున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# 5వ రోజు కొనసాగిన ఓబి కాంట్రాక్టు కార్మికుల సమ్మె

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం రీజియన్‌లో ఓబి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, సమస్యల పరిష్కారానికి జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 5వ రోజు శుక్రవారం కొనసాగింది. కాంట్రాక్టు యాజమాన్యాల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో వారి వైఖరిని నిరసిస్తూ జెఏసి ఆధ్వర్యంలో 5వ ఇంక్లయిన్ చౌరస్తా నుంచి గాంధీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జీవో ప్రకారం కార్మికులకు న్యాయంగా రావాల్సిన వేతనాలు చెల్లించక కార్మికులతో యాజమాన్యం పని చేయించుకుంటుందని అన్నారు. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, వైఫల్యమే కారణమని, ఐదు రోజులుగా కార్మికులు కడుపు కట్టుకొని ఎండలో రోడ్లపై ఉంటే ప్రజాప్రతినిధులు కనీసం దీనిపై మాట్లాడకపోవడం శోచనీయమని అన్నారు. త్వరలో కార్మికుల సమస్య పరిష్కరించని ఎడల రాష్ట్ర స్థాయిలో అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి సమ్మెకు మద్దతు కోరుతామని, మరిన్ని కార్యక్రమాలతో సమ్మెను ముందుకు తీసుకుపోతామని అన్నారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు కౌశిక హరి, బుర్ర తిరుపతి, వేల్పుల కుమారస్వామి, పూసాల తిరుపతి, ఎ.వెంకన్న, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్ తదితరులున్నారు. కాగా కార్మికుల సమ్మెకు బిజెపి నాయకులు పున్నం శశి కుమార్, నిమ్మరాజుల రవి, సదవేని రాజు, మేకల మల్లేష్, మేకల శ్రీనివాస్, సంతోష్, సాయి, సందీప్, వినోద్ తదితరులు మద్దతు పలికారు.

# గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు తొలి అడుగు

## - సమావేశాన్ని ఏర్పాటు చేసిన యాజమాన్యం

పాలకుర్తి, ప్రభాతవార్త:

గత కొంత కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కార్మికులకు, అటు ప్రతిపక్ష నాయకులకు ఊరట కలిగించే వ్యవహారాన్ని కేశోరాం యాజమాన్యం ప్రకటించింది. కంపెనీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సంగం రెడ్డి గోవింద రావు ఎన్నికల నిర్వహణకు సంబంధించి శుక్రవారం ఒక ప్రకటన రిలీజ్ చేశారు. కార్మిక సంఘం ప్రస్తుత కార్మిక సంఘం కాల పరిమితి అయిపోయినందున ఎన్నికలు నిర్వహించేందుకు యాజమాన్యం ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని, ఇందులో భాగంగానే ఈ నెల 13 సోమవారం రోజున తన ఛాంబర్‌లో ఔత్సాహికులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు గోవింద రావు ప్రకటనలో వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయదలుచుకున్నటువంటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అభ్యర్థులు, అలాగే కార్మికులు సోమవారం రోజున సాయంత్రం మూడున్నర గంటలకు తన కార్యాలయానికి రావాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు. దీంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం కేశోరాంలో వచ్చింది. సోమవారం జరుగనున్నటువంటి సమావేశానికి హాజరయ్యేందుకు ఔత్సాహికులు సన్నద్ధమవుతున్నారు. తమ అభిప్రాయాలను, సూచనలను ఈ సందర్భంగా వారు యాజమాన్యం వద్ద వ్యక్తం చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో సోమవారం అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సంగంరెడ్డి గోవింద రావు నిర్వహించే సమావేశం కీలకంగా మారింది.

# నేడు మల్యాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడుతుందని మల్యాల విద్యుత్ ఏఈ కమలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. పనుల నిర్వహణ వలన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని మల్యాల, ముత్యంపేట, నూకపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నేరాలు-దారుణాలు

# ఇటుక బట్టీల్లో కార్మికుల నిర్బంధంపై అధికారుల కొరడా

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాజారం గ్రామ శివారులోని విఆర్‌కె కాలేజ్ ఎదురుగా ఉన్న ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులను దౌర్జన్యంగా రాత్రివేళలో నిర్భందించి వేధింపులకు గురి చేస్తున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సమాచారం అందడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జగిత్యాల ఆర్‌డివో మాధురి, జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్ మల్యాల తహశీల్దార్ సుజాత, ఎస్ఐ చిరంజీవి కార్మిక శాఖ అధికారులు హుటాహుటిన ఇటుక బట్టీలలో ఉంటున్న ఒడిశా కార్మికుల వద్దకు వెళ్ళి జరిగిన సంఘటనలపై విచారణ జరిపారు. బోదాసు అంజన్య అనే వ్యక్తికి చెందిన ఇటుక బట్టిలో ఒడిశాకు చెందిన కార్మికులు పనిచేస్తుండగా యాజమాని అంజయ్య నిత్యం వేధింపులకు గురి చేస్తూ రాత్రి వేళలో గదుల్లో నిర్భందిస్తున్నాడని ఈ సందర్భంగా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. అంతేకాకుండా వేధింపులకు పాల్పడుతున్న ఇటుక బట్టీ యజమానిపై సెక్షన్ 342, 323, 506 లతో పోలీస్ కేసు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# డిసియం ఢీకొనడంతో ఒకరు మృతి....

## -- రామకృష్ణ కాలనీలో విషాదం


తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం రామకృష్ణాకాలనీ గ్రామానికి చెందిన వడాల సత్యనారాయణ రెడ్డి హన్మకొండ జిల్లాలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ లో ఉద్యోగం చేస్తున్నారు. గురువారం సాయంత్రం డ్యూటి ముగించుకుని కరీంనగర్ కు ఆయన బైక్‌పై వస్తుండగా భీమారం ఎర్రగట్టు గుట్ట వద్ద వెనుక నుండి డిసిఎం వ్యాన్ ఢీకొనడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సందర్భంగా రామయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్, ఎల్‌వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్ వారు సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను ఒప్పించడంతో వారు ఆయన కళ్ళను దానం చేశారు. చనిపోయి బాధలో ఉన్నప్పటికి కూడా కండ్లను దానం చేసిన కుటుంబ సభ్యులను గ్రామస్థులు, పలువురు అభినందించారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు రామకృష్ణకాలనీలో జరగగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గతంలో ఆయన ప్రైవేటు పాఠశాల నడిపించగా పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై చిన్ననాటి గురువుకి కన్నీటి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్సీ కవిత దీక్షకు సంఘీభావం

## తెలిపిన బిసి సంఘం జాతీయ నేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళా రిజర్వేషన్స్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలంటూ ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిసి సంఘం జాతీయ నేత, జెఎన్‌టియుహెచ్ జెఏసి స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ సంఘీభావం తెలిపారు. న్యాయమైన, ధర్మమైన ఆమె డిమాండ్‌కు సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తూ సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, లోక్ సభ సభ్యురాలు మాలోతు కవితా, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, రేఖా నాయక్, మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత తదితరులు ప్రముఖులు ఈ దీక్షలో పాల్గొన్నట్లు తెలిపారు.

# వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**-- హాజరైనా ఎంపిపి, జడ్‌పిటిసి**

**వీణవంక, (ప్రభాత వార్త):**

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, విండో డైరెక్టర్ కామిడి కావ్య శ్రీనివాస్ రెడ్డి లతో పాటు ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆంజనేయ ప్రతిష్ట మహోత్సవం కొనసాగుతుండగా చివరి రోజు అగ్ని హోమాలు, జలాభిషేకాలు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆశేష భక్త జనులు వీక్షిస్తుండగా అభయాంజనేయ వైభవోపేతంగా కొలువుదీరాడు. ప్రతిష్టకు తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.





**-- ఎంపిపి, జడ్‌పిటిసి లకు సన్మానం....**

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి దంపతులు, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు లు స్వామిని దర్శించుకున్న తర్వాత వారిని ఉత్సవ కమిటి ఘనంగా సన్మానించారు. ప్రతిష్ట అనంతరం మహాఅన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటి, ప్రజలు పాల్గొన్నారు.

# రాబోయే గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని ఆదరించాలి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, (ప్రభాతవార్త):**

సింగరేణిలో రాబోయే గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని ఆదరించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 1 జిడికె 1 సిఎస్‌పి నుంచి ఐఎన్‌టియుసి సెక్రటరీ పోచయ్య ఆధ్వర్యంలో దాదాపు 30 మంది కార్మికులు శుక్రవారం యూనియన్‌లో చేరారు. శుక్రవారం వారికి యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అన్ని ఏరియాల నుంచి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నుంచి ప్రవా హంలా ఐఎన్‌టియుసిలోకి వస్తున్నారని అన్నారు. సింగరేణిలో గతంలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి కార్మికుల కోసం అనేక హక్కు లను సాధించిందని అన్నారు. ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘంగా 24వేల మందికి ప్రమోషన్స్ ఇప్పించిందని చెప్పారు. ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, ధర్మపురి, గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మి పతి గౌడ్, వికాస్ కుమార్, రాజేందర్, బైసన్, ఈ.క్రిష్ణ, జగన్మోహ న్, సాగర్, ఆంజనేయులు, నాగరాజు, సత్యనారాయణ, అల్లావుద్దీన్, జనగామ స్వప్న, మహేష్, శ్రీనివాస్, రాజేశం, రమేష్, అశోక్, రాజు తది తరులున్నారు.




## బిజెపి నేతల దీక్ష తహశీల్దార్ కు వినతి పత్రం

**వీణవంక, (ప్రభాత వార్త):**

ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఒక రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చిట్టి రెడ్డి కొండాలు రెడ్డి అధ్యక్షతన దీక్ష జరిగింది. అనంతరం బిజెపి నేతలు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, కార్యదర్శి సదానందంతో పాటు నేతలు గోవిందా రెడ్డి, సురేందర్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, దేవాల్ రెడ్డి, దామోదర్ లు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ మొక్కలతో మానవ జీవకోటికి హాని

**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రభాతవార్త)**




ఏపుగా పెరుగుతూ కంటికి ఇంపుగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు పర్యావరణానికి, మానవ జీవకోటికి హాని కలిగిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని 21వ వార్డులో మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్ల ఆకులు, పుప్పొడి వలన ఆస్తమా, శ్వాస, చర్మ సంబంధ వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. వాటి వేర్ల వలన అత్యంత లోతులో ఉన్న భూగర్భ జలాలు సైతం హరించుకుపోతాయని వృక్ష శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ చెట్లపై నిషేధం విధించినప్పటికీ మున్సిపల్, అటవీశాఖ అధికారులు హరితహారంలో ఆ మొక్కలను నాటుతున్నారన్నారు. ప్రైవేట్ వెంచర్లలో విచ్చలవిడిగా పెంచుతుండడం ఆందోళనకరమన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ చెట్లను వేర్లతో సహా సమూలంగా తొలగించాలని ఆయన కోరారు.

## సింగరేణి ఆర్జీ జిఎం కాంగ్రెస్ సీనియర్ నాయకుని వినతి

**గోదావరిఖని, (ప్రభాతవార్త):**

సింగరేణి ఆర్జీ 1 జిఎంకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మీసాల రమేష్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రమేష్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సామాజిక భవనం ఆక్రమణపై తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రమేష్ నగర్ సెంటర్‌లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా జిఎంను ఆయన కోరారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**కోదాడ టౌన్, మార్చి 10 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు సమానంగా మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని మెప్మా కార్యాలయంలో మైనార్టీ లోన్‌ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో నుండి అర్హులైన వారిని ఎంపిక చేయుటకు గాను నిర్వహించిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధికి కూడా ప్రత్యేక రుణాలు అందిస్తుందని, యువతకు శిక్షణ, ఉపాధిని అందించడం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం వారి సామాజిక అభివృద్ధికి, ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు ,తిపిరిశెట్టి సుశీల రాజు, ధరావత్ కైలా స్వామినాయక్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

## లాంఛనప్రాయంగా ఈశ్వరకృప వృద్ధాశ్రమం ప్రారంభం

**గోదావరిఖని, (ప్రభాతవార్త):**



వీర్లపల్లి గ్రామ శివారులోని తిరుపతి రెడ్డి నగర్‌లో ఈశ్వర కృప వృద్ధాశ్రమం శుక్రవారం లాంఛనప్రాయంగా ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని బ్రాంచి మెనేజర్ వివి రాఘవులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పిటి.స్వామి మాట్లాడుతూ వృద్ధుల చేత, వృద్ధుల కోసం, వృద్ధుల ద్వారా ఈ ఆశ్రమం నడుపబడుతుందని అన్నారు. ముఖ్య అతిథి రాఘవులు మాట్లాడుతూ ఈ ప్రాంత వయోవృద్ధులకు సామాజికంగా ఎన్నో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌కు చెందిన వ్యాపార వేత్తలు ఆవునూరి శంకర్, సుంక లింగమూర్తి, శ్రీనివాస్, గోపాల్ ఆశ్రమానికి తగిన సహాయం అందించారు. డాక్టర్ ఆనంద్ బాబు ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు గంట సత్తయ్య, ఆశ్రమ భవన నిర్మాణ నిర్వహకులు తిరుపతి రెడ్డి, మాదవ రెడ్డి, గీతాదేవి, ఎ.రామచందర్ రావు, బట్టల వెంకటయ్య, కోటగిరి శ్రీనివాస రావు, పార్టీల నాయకులు తదితరులున్నారు.

## ఇతర రాష్ట్ర మార్కెట్ యార్డుల సందర్శనకు బయలుదేరిన పాలకవర్గం

**మల్యాల, (ప్రభాత వార్త):**

పొరుగు రాష్ట్రాల్లో మార్కెట్ యార్డుల నిర్వహణ అక్కడ పరిస్థితులను అధ్యయనం చేయడానికి మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక బృందం శుక్రవారం తరలివెళ్ళింది. ప్రభుత్వం మార్కెట్ యార్డు అభివృద్ధికై తీసుకుంటున్న చర్యలో భాగంగా పాలకవర్గం వివిధ మార్కెట్ యార్డులను సందర్శించడానికి అవకాశం కల్పించింది. ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు యార్డుల సందర్శన యాత్రకు బయలుదేరారు.

## విద్యా హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే

**ముత్తారం, (ప్రభాతవార్త):**



విద్యాభివృద్ధి, విద్యా హక్కుల కోసం పోరాటం చేసిన ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప కొనియాడారు. సావిత్రి బాయి పూలే 126వ వర్ధంతిని ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప హాజరై సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు లావణ్య, సంధ్య, రజిత, కోమలత, స్వరూప, మల్లీశ్వరీ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

# సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి చిత్రపటాలకు పాలాభిషేకం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు 125 అడుగుల విగ్రహాన్ని ఆ మహానీయుని జయంతి ఏప్రిల్ 14న ప్రారంభిస్తున్నట్లు క్యాబినెట్ తీర్మానం చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం దళితుల కుటుంబాల్లో స్ఫూర్తి నింపడానికి ఆ మహానీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి, అందులో వారికి



సంబంధించిన విశేష సమాచారాన్ని మ్యూజియంలో ఏర్పాటు చేసి వారి యొక్క భావ జాలాన్ని అందరికి తెలిసేలా నిర్మిస్తున్న విగ్రహం నవ చైతన్యానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. దళిత బంధు తొలివిడతగా ప్రతి నియోజకవర్గానికి 100 కుటుంబాలకు చొప్పున లబ్ధి చేకూర్చి రెండో విడతగా ప్రతి నియోజకవర్గానికి 1100 కుటుంబాలకు లబ్ధి చేకూర్చుటకు నిధులు విడుదల చేయడం దళితుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ని తెలియజేస్తున్నదని అన్నారు. దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని, దళిత నిరుపేదలకు ఇండ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయడం నిరుపేదలకు ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘ సీనియర్ నాయకులు, సర్పంచ్ బోయిని కొమురయ్య, బాబు, సంపత్, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, మురళి, సంపత్, జలపతి, అశోక్, అజయ్, సాగర్, రమేష్, సంపత్, తాటిపల్లి సంపత్, అంజి, తిరుపతి, ప్రభాకర్, ఆనందం, లక్ష్మణ్, శంకర్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్‌లో తెలుగు కళా సమితి,బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ,భారత జాగృతి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఘన సన్మానం

### బహ్రెయిన్‌లో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




తెలుగు కళా సమితిలో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని బహ్రెయిన్ లోని జగిత్యాల జిల్లాకి చెందిన ఎన్నారై మిత్రులని కలిసి వారి పరిస్థితిల గురించి మాట్లాడి నియోజకవర్గ పరిధిలోని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి,ఎన్నారై సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తానని,అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను వివరించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.అనంతరం తెలుగు కళా సమితి,బిఆర్ఎస్ ఎన్నారై,భారత జాగృతి శాఖ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఘనంగా సత్క రించారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ భారత్ జాగృతి ప్రెసిడెంట్ చెలంశెట్టి హరి ప్రసాద్, తెలుగు కళా సమితి అధ్యక్షుడు హరి బాబు,ఎన్నారై,బిఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు రాధారపు సతీష్ కుమార్, మురళి, హరి ప్రసాద్, పనిభూషణ్‌రెడ్డి, హనుమంతరావు, వంశీ, విజేందర్‌రెడ్డి, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చతుర్థి పూజలు అందుకున్న మంథని మహాగణపతి

### - అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

మంథని - ప్రభాతవార్త



సంకష్టహార చతుర్థిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రతి నెలకు ఒకసారి వచ్చే సంకష్ట హార చతుర్థి సందర్భంగా అనేక మంది భక్తులు ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహిస్తారు. చతుర్థి సందర్భంగా గణపతికి 121 మోదుకులు సమర్పించటంతో పాటు దుర్వాలు సమర్పించటం ఎంతో శ్రేష్టంగా భక్తులు భావిస్తారు. ఈ దేవాలయానికి ప్రతి మంగళవారం అనేకమంది భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సంకష్టహార చతుర్థి దీక్షలు చేపట్టిన వారు చంద్రోదయం అనంతరం ఉపవాసదీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా దేవాయం పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము స్వామివారిని వివిద రకాల పూలతో అందంగా అలంకరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని మంథని, గుంజపడుగు, నాగారం సబ్‌స్టేషన్లలో మరమ్మత్తులు నిర్వహించనుండటంతో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఇ మల్లయ్య తెలిపారు. మూడు విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతు_ల నేపథ్యంలో ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపి వేయబడుతుందని ఆయన తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హజరైన శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల_లు చదువుకోసం నిరంతరం పాటు పడిన మహిళామూర్తి సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపటానికి విశేషకృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సెగ్గం రాజేశ్, కౌన్సిలర్లు పెంద్రు రమసురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండంలోని బిట్టుపల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు శుక్రవారం శ్రీపాదట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహా ్వనించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గం రాజేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, జిలా ్ల ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డితో పాటు గ్రామానికి చెందిన పలువురు కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నల్లగొండ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న పోల్సాని

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నాయకులు పాల్గొన్నారు.

## కబరిస్తాన్‌లో త్వరలో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం

### - మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్


మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని ముస్లింలకు చెందిన కబరిస్తాన్‌లో విద్యుత్ సౌకర్యం లేకపోవటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ విషయంపై జడ్పీ చైర్మన్ పుట్ట మదు, మన్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే కబరిస్తాన్‌లో విద్యుత్ లైటింట్‌ను ఏర్పాటు చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ తెలిపారు. శు క్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ కబరిస్తాన్‌ను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబరిస్తాన్లలో ముస్లింలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను త్వరలోనే విద్యుత్ స్థంబాలను వేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. అదేవిదంగా ఇక్కడ ఉన్న ఇతర సమస్యలు కూడ పరిష్కారం అయ్యేవిధంగా చూసా _మన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్‌కమిటీ అధ్యక్షుడు ఎండి ఫయాజ్, ఉపాద్యక్షుడు ఖాజామెయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 20వ వార్డులో కౌన్సిలర్ దేశిని రాధ సదానందం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ దేశిని రాధ సదానందం ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం లో కేక్ కట్ చేసి ప్రజలకు అనునిత్యం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వావిలాల పిహెచ్‌సి వైధ్యాధికారి డా. సనా జవేరియా ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా సూపర్‌వైజర్ అరుణ దేవి, ఏఎన్ఎం వాణీ శ్రీ, ఆశా వర్కర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త



# ముగిసిన సివిల్ సర్వీసెస్ ట్రైనీ ఉద్యోగుల స్టడీటూర్

## - అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన పాలకవర్గం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామంలో గత వారం రోజుల నుండి విలేజ్ స్టడీటూర్ లోభాగంగా సివిల్ సర్వీసెస్ ట్రైనీ ఉద్యోగులు సందర్శన శుక్రవారం ముగిసింది. వారం రోజుల పాటు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను సందర్శించటంతో పాటు గ్రామస్తులతో మమేకమై అనే విషయాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వీరికి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రమేష్ వారం రోజుల నుండి వారితో ఉంటూ వారికి అనేక గ్రామీణస్థాయంలో జరుగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. చివరిరోజైన శుక్రవారం గ్రామంలోని రైతువేదిక భవనంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని వివరాలు



తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో ట్రైనీ అధికారులు విలేజ్ విజిట్ రిపోర్టును సర్పంచ్ బూడిద మల్లేష్‌కు అందించారు. గ్రామంలోజరుగుతున్న అభివృద్ధి పనులపట్ల వారు సంతోషాని వ్యక్తం చేసి సర్పంచ్‌తో పాటు పాలకవర్గాన్ని అభినం దించారు. ఈ సందర్భంగా వారు గత పదిరోజుల నుండి పరిశీ లించిన గ్రామ సందర్శన వివరా లను వివరించారు. ముగింపు సందర్భంగా ట్రైనీ అధికారులను సర ్పంచ్ మల్లేశ్ ఆధ్వర్యంలో పాలక వర్గం ఘనంగా సన్మా నించింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేశ్, ఉపసర్పంచ్ బెల్లంకొండ భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు బూడిద జూపాల్, మద్దెల మల్లేశ్వరి, దాసరి తార, ఎంపివో ఆరిఫ్, ఏఇవో స్రవంతి, కార్యదర్శి అనిల్, ట్రైనీ అధికారులు అభిషేక్ తివారి, జాగృతి గోయల్, అనిషా గోహార్, సుజిత్ పాదన్,

## సావిత్రిబాయి పూలే వర్ధంతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

సావిత్రి బాయి పూలే 126వ వర్ధంతిని మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ ఆవరణలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి



శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ ఆకుల ఓదెలు, ఎంపిడిఓ విజయ్ కుమార్ హాజరై సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సావిత్రి బాయి పూలే సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పొన్నం నవీన్ కుమార్, మండల పంచాయతీ అధికారి శేషయ్య, నూరి, డాక్టర్ సాహితి కార్యదర్శులు మింగాని హరీష్, నరేష్, ఎఎంఎం భారతి, ఆప్తమిస్ట్ దత్త గౌడ్, సిబ్బంది బీమ్రాజ్‌తోపాటు తదితరులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రౌఫ్‌ఖాన్ అన్నారు. మండలంలోని గుండారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు, ఎంపిడిఓ విజయ్ కుమార్, ఎంపీవో శేషయ్య నూరి, కంటి వెలుగు వైద్యాధికారి సాహితి, ఆప్తమిస్ట్ దత్త గౌడ్, ఎఎన్ఎం భారతి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌తోపాటు తదితరులున్నారు.

## ఉత్తమ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైన మంథని ఎస్సై వెంకటేశ్వర్

### - ప్రశంసాపత్రం అందించిన రామగుండం సీపీ

మంథని - ప్రభాతవార్త



రామగుండం కమీషనరేట్ పరిధిలో ఉత్తమ హౌజ్ ఆఫీసర్ ఫంక్షనల్ వర్టికల్ విభాగంలో మంథని ఎస్సై వెంకటేశ్వర్ ఎంపిక కాగా శుక్రవారం ఎన్టీపీసీ మిలినియం హాల్లో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. బెస్ట్ వర్టికల్ ఫంక్షనిర్ జనవరి నెలకు సంబంధించిన రివార్డు మేళాలో ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు. అదేవిధంగా మంథని సర్కిల్ పరిధిలోని రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్ కూడ బెస్ట్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికై సీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇదిలా ఉండగా మంథని సర్కిల్ పరిధిలోని మంథని, రామగిరి పోలీసుస్టేషన్ ఎస్సైలు జనవరి నెల వర్టికల్ ఫంక్షనింగ్ రివార్డు మేళాలో ఉత్తమ ఎస్‌హెచ్ఓలుగా ఎంపికై సీపీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవటం పట్ల మంథని సిఐ సతీష్ వారిని అభినందించారు.

## ఆపిల్ కిడ్స్‌లో సావిత్రి బాయి పూలే వర్ధంతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను పిల్లలకు వివరిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజమణి, రేణుక, కీర్తన, శారద, భూలక్ష్మి, గౌతమీ తదితరులున్నారు.

## అల్లూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనికి సంబంధించి రెమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాల ఏర్పాటులో భాగంగా ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలైన పెంచికల్‌పేట, న్యూమారేడుపాక, వీర్లపల్లి, అల్లూరు గ్రామాలకు చెందిన ప్రజల కోసం ఈ నెల 12న ఆదివారం ఉదయం 9గంటల నుంచి అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిఎం ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, ఎముకల వైద్యులు, గైనకాలజీ వైద్యులు, చాతి నిపుణులు, చెవి, ముక్కు, గొంతు వైద్యులు, చర్మ, పంటి వైద్యులు, కంటి వైద్యులతోపాటు ల్యాబ్‌కు సంబంధించి అన్ని పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై సింగరేణి వైద్యులు అందించే వైద్య సేవలను అందుకోవాలని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సదస్సు ఈనెల 12న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన దానిని ఉద్యమకారులు విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం కోరారు. శుక్రవారం ఆత్మగౌరవసభకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు ను 12వ తేదీన సుందరయ్య విజ్ఞాన భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చీమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని దీనికి ఉద్యమకారులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుర్గు శంకర్‌గౌడ్, గొగుల రాజిరెడ్డి, బత్తుల శంకర్ ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ 2 జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ శుక్రవారం కలిశారు. ఉపరితల గనుల విస్తరణలో భాగంగా ఆర్జీ 2 ఓసిపి 3 గనికి సంబంధించి పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణపై ఈ సందర్భంగా చర్చించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా గ్రామానికి సంబంధించిన పాఠశాల, మిస్సింగ్ లిస్టుకు సంబంధించి వివరాలను త్వరితగతిన పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సురేష్‌బాబు తదితరులున్నారు.

## బెల్టుషాపులతో బేజారవుతున్న ప్రజలు

### - మత్తులో జోగుతున్న యువత

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపులతో కళకళలా డుతున్నాయి. తెల్లవారుజామునుండి అర్ధరాత్రి వరకు యువతకు అందుబాటులో మద్యం దొరకటంతో యువత మద్యం మత్తులో జోగుతు న్నారు. దీనిపైన నియంత్రణ చేయాల్సి అధికారులు పట్టించుకోకపోవటంతో బెల్టు షాపుల యజమానులు మరింత రెచ్చిపోయి మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులను వేలం పద్ధతిలో చేజిక్కించుకున్న వారు మద్యం ప్రియుల నుండి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తున్నను అధిక ధరల గురించి వారిని ప్రశ్నిస్తే మేము అధికారులకు మామూళ్లు ఇచ్చుకోవాలి కదా అని చెప్పుతుండటం విశేషం. నిత్యం మద్యం గ్రామాల్లో అందుబాటులో ఉండటంతో యువత అప్పులు చేసి మద్యం సేవిస్తున్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు మద్యానికి బానిసలుగా మారుతున్నారు. ఇదిలా ఉండగా మంథని పట్టణంతో పాటు గ్రామాల్లోని బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టుషాపులపైన, కల్తీమద్యం పైన చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు ఋణమాఫీ కల్పించాలి

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు మెట్‌పల్లి పట్టణ, మండల కిసాన్ సెల్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రైతు దీక్ష చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ రైతులకు లక్షరూ.ల వ్యవసాయ ఋణమాఫీ హామీని వడ్డీతో సహా వెంటనే అమలు చేయాలని ధరణి పోర్టల్ కారణంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులకు నిరాంటకంగా కరెంట్ సరఫరా చేసి పంటలను కాపాడాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణ అమలు చేయాలని రైతులకు లక్ష రూపాయల వ్యవసాయ ఋణమాఫీని వెంటనే అమలు చేయాలని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ మండల, పట్టణాధ్యక్షుడు మారు జనార్ధన్‌రెడ్డి, జెట్టి రూపేష్, బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, సుఖేందర్‌గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, సురభి నవీన్‌కుమార్, జెఎన్.సునీత వెంకట్, దొనికెల నవీన్, యాదగిరి బాబు, లోలపు అనిల్‌కుమార్, బొడ్ల ఆనంద్, పీసురాజేంధర్‌రెడ్డి, గడ్డం దుర్గాప్రసాద్, గంగాధర్, శ్రీధర్, శివ, విజయ్, నాగేష్, రమేష్‌యాదవ్, శ్రీకాంత్, విజయ్ ఆనంద్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విధులకు అటంకం కల్గించిన వ్యక్తిపై మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ వెంబడి తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు పనులు నిర్వహిస్తున్న తరుణంలో విధులకు అటంకం కల్గించిన పట్నం శేఖర్ అనే వ్యక్తిపై మున్సిపల్ అసిసె ్టంట్ ఇంజనీర్ టి.అరుణ్‌కుమార్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పి కెనాల్ వెంబడి తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు పనులు నిర్వహిస్తున్న తరుణంలో పట్నం శేఖర్ పనులను అడ్డుకుని నానా బూతులు తిడుతూ నెట్టివేయడాన్ని ప్రయత్నించాడాని అక్కడే ఉన్న మహేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్, కాంట్రాక్టర్ మహేంధర్, స్థానికులు జియా, మార్గం హనుమండ్లు, ఇతరులు వారించడానికి ప్రయత్నించిన వారి మాట కూడ వినకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ దుర్భలాషలాడాడని తెలిపారు. నా విధులకు అటంకం కల్గించి నానా దుర్భాషాలాడిన పట్నం శేఖర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించనున్న టిపిసిసి అధ ్యక్షుడు రేవంత్‌రెడ్డి జోడో యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి కొమొరెడ్డి లింగారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కా ంగ్రెస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియోజకవర్గంకు విచ్చేస్తున్న తరుణంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని, మెట్‌ఫల్లి పసుపు మార్కెట్ యాడ్ సందర్శన, ఐలాపూర్ మీదుగా కోరుట్ల కొత్త బస్టాండ్‌లో జరగబోయే బహిరంగ సభలో నియోజకవర్గ పరిధిలో గల ప్రజాసమస్యలు, అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్ళి సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆధికారం రాగానే అమలు చేయడానికి హామీ, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను

## వసతిగృహాల నిర్మాణానికి నిధుల మంజూరుకు నాగిరెడ్డి స్వామి హర్షం

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త</u>

శబరిమలైలో అయప్ప స్వాముల వసతిగృహాల నిర్మాణానికి నిధుల మజూరు చేయడంపై సిరిసిల్ల అన్నపూర్ణేశ్వరి టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ నాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం స్వాముల వసతి గృహాల నిర్మాణానికి 25 కోట్లు మంజూరు చేయడం సంతోషకరం అన్నారు.ప్రతి సంవత్స రం లక్షల సంఖ్యలో అయప్ప భక్తులు శబరిమలైలలో వసతులు లేక ఇబ్బందులు గురిఅవుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం భక్తుల సౌకార్యల కోసం నిధులు మంజురు చేయడంపై అయప్ప భక్తులకు ఎంతో సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ అధ్యక్షుడు చక్రవర్తి, సభ్యుడు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కకు నీరు అందించాలి

### -మున్సిపల్ కమీషనర్

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



హరితహరంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు నీరందించి సంరక్షించాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని నేషనల్ హైవే రోడ్‌లో నాటిన 200 మొక్కలను వాటికి మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ అందించాలి. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రేగుంట నర్సరీలో మొక్కలకు నీరు పట్టించి వాటి సంరక్షణ చర్యలు పరిశీలించారు. వార్డులలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వార్డులలో డ్రైనేజి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, అజయ్, ముజిబ్‌లు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>



పట్టణంలోని బుద్దిస్ట్ సోసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే 126వ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మారుతి ప్రసాద్, పిఈటి ఆశోక్, దయ్య రఘు, నీరటి నరేంధర్, గౌరుమంతుల సురేంధర్, బత్తుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి శాంతిభద్రతలే ముఖ్యం : ఎంపిపి

<u>నెల్లికుదురు, మార్చి 10, ప్రభాతవార్త</u>

సమాజంలోని ప్రతి ఒక్కరికి పోలీసులు అందించే శాంతి భద్రతలే ముఖ్యమని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు. మండలానికి నూతన ఎస్సైగా బి. రాణా ప్రతాఫ్ విధుల్లో చేరిన నేపద్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు దంపతులు మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పరిచయంతోపాటు పలు అంశాలపై ముచ్చటించిన అనంతరం ప్రజలు మెచ్చే విధంగా విదులు నిర్వహించడంతో ఎల్లకాలం ప్రజల హృదయాల్లో మంచి అధికారిగా ముద్రపడ్తారని తెలిపామన్నారు. చట్టానికి తాము ఎల్లవేళల విదేయత కలిగి ఉండి, శాంతిభద్రతల విషయంలో మావంతు కర్తవ్యంగా సంపూర్ణ సహకారాలు అందిస్తామని ఎస్సైకి తెలిపినట్లు తెలిపారు.




## విద్యార్ధులు విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త</u>




విద్యార్ధులు టాలెంట్ టెస్టల ద్వారా విజ్ఞానాన్ని పెంపోందించుకోవలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని గీతనగర్ పాఠశాలలో నిర్వహించిన బయలాజికల్ సైన్స్ టాలెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయరు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య మాట్లాడుతూ విద్యార్ధులు టాలెంట్ టెస్టలు విద్యార్ధులకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్ధులలో విషయపరిజ్ఞానాన్ని మరింత మెరుగుపడుతుందని అన్నారు.విద్యార్ధుల అలోచనతో కోత్త కోత్త అవిష్కరణలు తయారు చేయాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతనికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాకర్, దేవయ్య, తిరుపతి రెడ్డి, అంజిరెడ్డి, భాగ్య రేఖ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి 'రైతు' మృతి

### -పొలంలో పడ్డ విద్యుత్ తీగ

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>





మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఎర్ర లింగం(50) అనే రైతు విద్యుత్ ఘాతంతో వరి పొలంలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర లింగం వ్యవసాయ పనుల్లో భాగంగా వరి పొలంకు యూరియా మందు చల్లడానికి శుక్రవారం ఉదయం వెళ్ళి యూరియా చల్లుతున్న సమయంలో అప్పటికే పొలంలో పడిపోయి ఉన్న విద్యుత్ తీగను గమనించకపోవడంతో...లింగం కాలికి విద్యుత్ తీగ తగిలి విద్యుత్ షాక్‌తో పొలంలో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుమారుడు రాజేంధర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉండగా...మృతుడి కుమారుడు రాజేంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా లలితమాత అమ్మవారి ప్రతిష్టాపన

- లలితమాత నామ స్మరణతో మారుమోగిన ఆలయం
- మహాపూర్ణాహుతితో ముగిసిన కార్యక్రమాలు
- వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిన ఆలయం





**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** శ్రీలలితమాత అమ్మవారు వేదమంత్రోచ్ఛరణలు మధ్య పొలాసలో నిర్మించిన ఆలయంలో కొలువుదీరారు.ఐదు రోజులపాటు పలు రకాల అభిషేకాలు,భజనలు,ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీచక్ర సహిత లలితమాత అమ్మవారిని ప్రముఖ జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు నంబీ వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో వేద పండితులు తిగుళ్ల విష శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోస్తకంగా,భక్తుల కోలాహలం మధ్య ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప నాయకత్వంలో అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రతిష్టించారు.జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో చివరిరోజు శుక్రవారం పంచకుండాత్మక హోమం రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.మహాపూర్ణహుతి కార్యక్రమాన్ని విష శర్మ రుత్వికులు ఘనంగా నిర్వహించడంతో కార్యక్రమాలు ముగిసాయి. మహిళలచే శ్రీలలితా సహస్ర పారాయణం,ట్రస్టీలచే పంచకుండాత్మక హోమం నిర్వహించారు.ఆలయంలో 108 శ్రీ చక్రాలను ప్రతిష్టించిన రుత్వికులు ట్రస్టీలు,మహిళలచే కుంకుమ అర్చనలు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతర మొదటిసారిగా లలితమాత అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు, మహిళలు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకోవడానికి మహిళలు,భక్తులు పోటీపడి దర్శించుకున్నారు. ఆరురోజుల పాటు జరిగిన ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో డా.యాంసాని ప్రదీప్-స్వాతి దంపతులు భక్తులకు అన్నదానం చేయగా వారికి ట్రస్టీ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరినాగభూషణం, ఉటూరి శ్రీనాథ్, పాంపట్టి రవీంధర్, తవుటు రామచంద్రం,వూటూరి భద్రినాథ్, జిల్లా గంగాధర్,పాంపట్టి నాగేంధర్,జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, గంప రాము,పల్లెర్ల కిషన్,దశరథ రెడ్డి,గుండేటి రాజు, తిరుపతి, శంకరయ్య, లక్ష్మినారాయణ, మారం రాజేశం, సత్తయ్య, మహేంధర్, కాలగిరి బాపురెడ్డి, బూస గంగారాం,పెద్ది అశ్విని,ఉటూరి కళ్యాణి, వుటూరి అర్చన, పాంపట్టి సులోచన, సూర రజిత, గంప పద్మ, రంగ ప్రసన్న, ఉజగిరి జమున, బొడ్డు వనిత, జ్యోతి, శ్రీలత మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఆరు రోజుల పాటు జగిత్యాల సత్యసాయి సేవా సంఘం సభ్యులైన బట్టు రాజేంధర్,ఆనంద్,మ్యాన శారద,మేడి సులోచన, జిల్లా లక్ష్మి, బద్రి లక్ష్మి, రమ, విజయ, సత్యమ్మ, తదితరులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# సత్వర చర్యలతో పోలీసులపై నమ్మకం

- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ - పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించడంతోపాటు చట్టపరంగా, న్యాయపరంగా ఫిర్యాదులపై అధికారులు కేసులు నమోదు చేయడం ద్వారా ఫిర్యాదుదారులకు పోలీసులపై నమ్మకం కలుగుతుందని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లతో శుక్రవారం ఎన్టీపీసీలోని మిలినీయం హాల్‌లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమీషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల డిసిపిలకు వారి వారి జోన్ల పరిధిలోఉన్న కళాశాల, స్కూల్స్ లిస్ట్ తయారు చేసుకొని సైబర్ క్రైమ్స్, విమెన్ సేఫ్టీ, విద్యార్థినీ, విద్యార్థులకు యుక్త వయస్సులో తాత్కలిక ఆనందాల కోసం ఆకర్షణ, ప్రలోభాలకు గురై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, విద్యార్థులను చైతన్య పరుస్తూ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఫంక్షన్ వర్టికల్స్, విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర కేకన్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, జైపూర్ ఎసిపి నరేందర్, బెల్లంపల్లి ఎసిపి సదయ్యా, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, ఎసిపి ట్రాఫిక్ బాలరాజ్, సిసిఎస్ ఎసిపి వెంకటేశ్వర్లు, ఉపేందర్, కమీషనరేట్‌లోని సిఐలు, సిపిఓ సిబ్బంది, సిసి శ్రవణ్ కుమార్ తదితరులున్నారు.

# రామగుండంలో బిఆర్ఎస్‌ను మరింత బలపరచాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో బిఆర్ఎస్‌ను మరింత బలపరచాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. రామగుండం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులుగా పిఎస్.అమరేందర్, నడిపల్లి మురళీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు వారికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. రామగుండంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు కొమ్ము వేణుగోపాల్, పాముకుంట్ల భాస్కర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, ఇతర అధికార ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, తానిపర్తి గోపాల్ రావు, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, జనగామ నర్సయ్య, జెవి రాజు, పర్లపల్లి రవి, మండల రమేష్, మోహిద్ సన్నీ, శ్రీనివాస రెడ్డి, కోల సంతోష్ గౌడ్ తదితరులున్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

- హామీల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




**హుజూరాబాద్,ప్రభాతవార్త:** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి కిసాన్ మోర్చా నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే లక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్ద కాలం ఉన్న రైతు భూ యాజమాన్య హక్కులను రద్దు చేస్తూ కొత్తగా బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని ఆయన ఆరోపించారు. ధరణి తెచ్చి భూ సమస్యలకు ఆజ్యం పోశారని, పల్లెల్లో ప్రశాంత వాతావరణం లేకుండా చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ వల్ల రైతులకు కలిగిన ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రగల్భాలు పలికే కెసిఆర్ ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోలేదన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదని అన్నారు. వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుఉ మోతె తిరుపతి, మండల అధ్యక్షులు బైరెడ్డి సంపత్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కారనయదర్శి మాద్గుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి ముత్యంరావు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కారనయదర్శి మాడ్గూరి సమ్మిరెడ్డి, బిజెపి పట్టణ గంగిశెట్టి రాజు, నాయకులు రావుల భాస్కర్‌రెడ్డి, కెసిరెడ్డి విజేందర్‌రెడ్డి, దేవేందర్‌రావు, రావుల వేణు, తూర్పాటి రాజు, పారిపెల్లి కొండాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పోతుల సంజీవ్, నన్నేడ్ల చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

- రైతులను మోసం చేస్తున్న కేసిఆర్ - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై జమ్మికుంట తహశీల్ధార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం తహశీల్ధార్ బండి రాజేశ్వరి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో రైతాంగానికి లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం నేటి వరకు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని, రైతులకు రుణమాఫీ చేయని కారణంగా బ్యాంకులలో రైతుల అకౌంట్ డిఫాల్టర్‌గా మారిందని, లోన్లు ఇవ్వడం లేదని, దీని వలన రైతుల కుటుంబ సభ్యులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని అన్నారు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని నిండు అసెంబ్లీలో చెప్పడం దుర్మార్గమని అన్నారు. 24 గంటల కరెంటు రాష్ట్రంలో రావడం లేదని, రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి తెచ్చిన ధరణి పోర్టల్ ఈరోజు రైతులకు శాపంగా మారిందని సంపత్ రావు ఆరోపించారు. సిఎం కేసీఆర్ చొరవ తీసుకుని ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మోదీ ప్రభుత్వం రైతులకు అండగా ఉండడం కోసం తీసుకొచ్చిన ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఫసల్ భీమా పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, ఉడుగుల రవి కుమార్, గిరివేణి ఐలయ్య, పల్లపు రవి, స్వరూప, స్వామి, రాజేష్, రాజు, రాకేష్, కిషన్ రావు, రామ్, రవి, నిరూప రాణి తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పోర్టల్ ధనవంతుల కోసమే

- కాంగ్రెస్ పార్టీ హయాంలో 22లక్షల ఎకరాల భూ పంపిణీ
- ధరణి విధానంలో లోపాలను సరి చేయకపోతే పేదల ఉసురు తగిలి మట్టికొట్టుకుపోతారు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ధరణి సమస్యలు పరిష్కరిస్తాం
- అవసరమైతే ధరణి పోర్టల్‌నే రద్దు చేస్తాం - ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- సుల్తాన్‌పూర్‌లో ధరణి పోర్టల్ అదాలత్ కార్యక్రమం





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ధనవంతుల కోసమే ఏర్పాటు చేసిందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ధరణి పోర్టల్ అదాలత్ కార్యక్రమాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో, విలేకరుల సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడారు. 1969లో దున్నే వాడికి భూమి అనే నినాదంతో మొదలైన పోరాటం నేటి వరకు భూ సమస్యలపై అనేక పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని వారన్నారు. భూమి అనేది పేద వారికి ఒక జీవన భృతికి ఆధారమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 22లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంపిణీ చేసిందని అన్నారు. అంతేగాకుండా 2006వ సంవత్సరంలో అటవీ హక్కులపై ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాలకు కుల వృత్తులపై ఆధారపడే వర్గాలకు సుమారు పది లక్షల పైచిలుకు ఎకరాలు అటవీ భూమిని పట్టాలుగా ఇప్పించారని రేవంత్ చెప్పారు. 2013లో యూపిఐ చైర్మన్‌గా జైరామ్ రమేష్ ఉన్నప్పుడు పేద వర్గాలకు న్యాయం కల్పించారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 25లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని, తెలంగాణలో జరిగిన పోరాటాలకు మూలం భూమి అని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో సరళీకృత విధానాలు తెచ్చి పేదలకు భూమిని పంపిణీ చేసిందని అన్నారు. కెసిఆర్ తెచ్చిన ధరణితో గ్రామాల్లో 200 సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ధరణితో పేదల నుంచి మీ సేవలో దరఖాస్తు చేసుకున్నప్పుడు ఒక్కో వ్యక్తి నుంచి 1200 రూపాయలు సిఎం కెసిఆర్ చెందిన పిలిఫ్ఫిన్ కంపెనీ ద్వారా వేలాది కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. అలాగే ధరణి పోర్టల్‌తో వేల కోట్లు కెసిఆర్ బంధువుల చేతుల్లోకి వెళ్లాయని, పేదల భూములను ఆక్రమించుకున్న వారిని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. పేదలకు భూములు పంచి ఆత్మగౌరవం నిలబెట్టాలని అన్నారు. రాష్ట్రంలో 9లక్షల మంది ధరణితో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా కెసిఆర్ ధరణి విధానంలో లోపాలను సరి చేయాలని, లేకపోతే పేదల ఉసురు తగిలి మట్టి కొట్టుకుపోతారని హెచ్చరించారు. 2006లో అటవీ హక్కుల చట్టం తెచ్చి ఆదివాసీ, గిరిజనులకు 10లక్షల ఎకరాలు కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసిందని, 2013 భూసేకరణ చట్టం తెచ్చి పేదలను ఆదుకుంది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ఈ చట్టాలు రూపకల్పనలో జైరాం రమేష్ కీలక పా త్ర పోషించారని రేవంత్ అన్నారు. కెసిఆర్, మోడీ కలిసి భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ధరణి పోర్టల్ సమస్యలు తీర్చడంతోపాటు, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ ద్వారా సుల్తాన్‌పూర్‌లో భూములు కొల్పోయామని పల్లె రాజేశం, అప్పల సాగర్, గౌరు శైల, గోష్కి రాజలింగయ్య, రాయపాక రాజమ్మ, కవ్వంపల్లి జ్యోతి, జి.రాజయ్యలు రేవంత్ రెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్ రావ్ థాక్రే, కొప్పుల రాజు, సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క, ఎఐసిసి సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి రోహిత్ చౌదరీ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి, కవ వ్వంపల్లి సత్యనారాయణ, చామల్ల కిరణ్ రెడ్డి, కోట నీలిమ, సర్పంచ్ వెంకటేశ్వర్ రావు తదితరులున్నారు.



## మంత్రి ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మూడు గ్రామాల పార్టీ నేతలు



**వెల్గటూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పదిరోజుల పాటు అమెరికా దేశ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఎండపల్లి మండలం, ముంజంపల్లి, మరేడుపల్లి, ఉండేడ గ్రామలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వేంనూర్ పంపుహౌస్ ప్రారంభించనందుకు మూడు గ్రామాల ప్రజల పక్షాన వారు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముంజంపల్లి గ్రామానికి చెందిన పన్నాల పోచయ్య రోడ్డు ప్రమాదంలో తొంటి కీలు విరుగగా కీలు మార్పిడి చికిత్స కోసం రూ.1.20 లక్షల ఎల్వోసిని మంత్రి కొప్పుల ఈశ్వర్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ముంజంపల్లి, మరేడుపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పందిళ్ల రాజిరెడ్డి, కొమ్ము సంజీవ్, పందిళ్ల రాజేంధర్‌రెడ్డి, చొప్పదండి బుచ్చిలింగం, పందిరి నారాయణ, సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, సురేంధర్, పన్నాల రమేష్, బొమ్మగాని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో ఘనంగా శివకళ్యాణం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుక్రవారం శివకళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శివకళ్యాణంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు టిఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి గ్రామంలో పల్లకిసేవ కార్యక్రమంలో నాయకులు జేపిరావు, మ్యాకల ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


# సిఎం కేసీఆర్ మౌనం వీడాలి

- లిక్కర్ స్కాంపై కేసీఆర్ నోరు ఎందుకు విప్పడం లేదు..?
- ఎమ్మెల్సీ కవితను భర్తరఫ్ చేయాలి
- బిజెపి,బిఆర్ఎస్ వీధి నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు
- బండి సంజయ్ కరీంనగర్‌లో పోటీ చేస్తున్నారా చెప్పాలి
- ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు - టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలతో పాటు లిక్కర్ స్కాంపై సిఎం కెసిఆర్ మౌనం ఎందుకు వీడటం లేదని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అప్పుల బాధతో తన ఇద్దరి కూతుళ్లతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి జలపతి రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం నర్సింగాపూర్ గ్రామానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి వెళ్లి జలపతి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జలపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘటన వివరాలపై ఆరా తీశారు. జలపతిరెడ్డి భార్యకు రూ.1 లక్ష నగదు అందజేశారు. జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్ నుండి నర్సింగాపూర్‌ను తొలగించాలని గ్రామస్తులు రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జలపతిరెడ్డి ఆత్మహత్యకు కారణమైన లాయర్‌ను అరెస్ట్ చేయాలని అన్నారు. జగిత్యాల పరిసర గ్రామాలను మాస్టర్ ప్లాన్ నుండి తొలగించాలని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు. ఐదేళ్లు ఎంపిగా ఉన్నప్పుడు కవిత మహిళా బిల్లు గురించి ఎందుకు ప్రశ్నించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించామన్నారు. సోనియాగాంధీ చొరవతో పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి రాజయ్యపై ఆరోపణలు వస్తేనే భర్తరఫ్ చేశారని గుర్తు చేశారు. అవినీతి ఆరోపణలు వస్తే కొడుకైన, కూతురైన జైలుకు పంపిస్తా అన్న మాటలు మరిచి పోయారా అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే యాత్ర చేపట్టామని అన్నారు. బండి సంజయ్ కరీంనగర్ నుండి పోటీ చేస్తారా లేదా ముందు స్పష్టం చేయాలి. బిజెపి, బిఆర్ఎస్ ఆడుతున్న వీధి నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు. ఈడి, సిబిఐ బిజెపి జేబు సంస్థలుగా మారాయని విమర్శించారు. లిక్కర్ స్కాం కేసులో ఏం జరుగుతుందో ఈడి అధికారులు ఇప్పటి వరకు వివరణ ఇవ్వలేదని అన్నారు. నేషనల్ హెరార్డ్ కేసులో సోనియా పట్ల వ్యవహరించనట్లు లిక్కర్ కేసులో కవిత పట్ల ఎందుకు వ్యవహరించడం లేదని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు వచ్చిన రాజయ్యను బర్తరఫ్ చేసిన కేసిఆర్, ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఇష్యూపై మౌనంగా ఉంటున్న కెసిఆర్ బండి సంజయ్‌కి కనిపించడం లేదా? బండి సంజయ్, కిషన్‌రెడ్డి పేపర్ పులుల్లా టివిల ముందు రంకెలేయొద్దు, కెసిఆర్ అవినీతిపై నేను ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు విచారణ చేపట్టలేదని ప్రశ్నించారు. కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ప్రధాని, కేంద్ర మంత్రులే చెబుతున్నా, కెసిఆర్ అవినీతిపై ఎందుకు విచారణ చేపట్టలేదనీ నిలదీశారు. బండి సంజయ్ వ్యవహారం గురవిందగింజ చందంగా ఉందని, బండి సంజయ్ వచ్చే ఎన్నికల్లో కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్‌పై పోటీ చేస్తారో లేదో చెప్పాలని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో వేలాది కోట్ల అవినీతి జరుగుతోందని, ఫిర్యాదు చేసినా, బిజెపి పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం రాజకీయాలు ఎంతో కాలం సాగవన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ధరణి పోర్టల్‌పై కాంగ్రెస్ పార్టీ పోరాటం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
పెద్దపల్లి నియోజకవర్గాన్ని ధరణి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ధరణి పోర్టల్ లో ఉన్న సమస్యలపై, రైతులకు ధరణి పోర్టల్ ద్వారా జరుగుతున్న అన్యాయలను ప్రజలను వివరించడానికి వచ్చిన ఏఐసిసి జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌లు మాట్లాడుతూ ధరణి పోర్టల్ ని అనేది అధికార పార్టీ నాయకుల కోసమేనని,అలాగే సుల్తాన్‌పూర్ గ్రామంలో ధరణి పోర్టల్ ద్వారా ఎవరైతే ఇబ్బందులు పడుతున్నారో వారిని అడిగి తెలుసుకొని వారికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ధరణి అధాలాత్ కార్డులను అందించి హామీ ఇచ్చారు. అలాగు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ధరణి సమస్యలను పరిష్కరిస్తామని అంతేకాదు ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలిపారు. తెలంగాణలో జరిగిన పోరాటాలకు మూలం భూమి అని వారు గుర్తుచేశారు. భూమి పేదవాడి ఆత్మగౌరవం,జీవనవిధానంగా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో సరళీకృత విధానాలు తెచ్చి పేదలకు భూమిని పంపిణీ చేసిందన్నారు. 22 లక్షల ఎకరాల భూములను కాంగ్రెస్ పేదలకు పంచిందని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణితో గ్రామాల్లో 200 సమస్యలు ఉత్పన్నమయ్యా యన్నారు. ధనవంతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చా రని ధరణితో పేదల నుంచి వేలాది కోట్లు దోచుకుంటున్నారు. అలాగే ధరణి పోర్టల్‌తో కోట్లు కేసీఆర్ బంధువుల చేతుల్లోకి వెళ్లాయ న్నాయి అని,పేదల భూములను ఆక్రమించుకున్న వారిని జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు భూములు పంచి వారి ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 9 లక్షల మంది ధరణితో సమస్యలు ఎదుర్కొం టున్నారని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికైనా కేసీఆర్ ధరణి విధానంలో లోపాలను సరిచే యాలని లేకపోతే పేదల ఉసురు తగిలి మట్టి కొట్టుకుపోతారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 2006 లో అటవీ హక్కుల చట్టం తెచ్చి ఆదివాసీ,గిరిజనులకు 10 లక్షల ఎకరాలు కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసిందన్నారు. 2013 భూసేకరణ చట్టం తెచ్చి పేదలను ఆదుకుంది.కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. ఈ చట్టాలు రూపకల్పనలో జైరాం రమేస్ కీలకపాత్ర పోషించినట్లుగా ఆయన తెలిపారు.కేసీఆర్,మోడీ కలిసి భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల రాజు, రోహిత్ చౌదరి,మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ,సీఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్,మల్లు రవి,వెం నరేందర్‌రెడ్డి,కవ్వంపల్లి సత్య నారాయణ,చమల్ల కిరణ్‌రెడ్డి, కోట నీలిమ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయ కులు,తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మణిజం,బహుజనవాదమని సొంత ఏజెండాతో పార్టీ నష్టపోతుంది

**బీఆర్ఎస్ అధ్యక్షులు చందర్‌కి ఫిర్యాదు చేసిన-ఎంపిపి దేవక్క**

**రామగిరి, మార్చి10, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ సొంత పార్టీ ఏజెండా, పార్టీ బలోపేతాన్ని పక్కన పెట్టి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్, తన అనుచరుడు సత్యనారాయణలు బ్రహ్మణిజం, బహుజనవాదమని సొంత ఏజెండాతో ముందుకు పోతున్నారని దీంతో పార్టీ నష్టపోతుదని, అదే విధంగా ఎంపిపిగా ఎన్నికప్పుట నుంచి తమను అనేక విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామగిరి ఎంపిపి ఆరెళ్ళి దేవక్క జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొరుకంటి చందర్‌కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చందర్‌ను ఎంపిపి దేవక్క దంపతులు కలిసారు. ఈసందర్బంగా తను ఎంపిపిగా ఎన్నికైనప్పటి నుంచి అనేక విధాలుగా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్, మాజీ ఏఎంసీ చైర్మెన్ సత్యనారాయణలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఎంపిపి ఎన్నిక సమయంలో వైస్ ఎంపిపికి డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో ఇవ్వడం జరిగిందన్నారు, అదే విధంగా పలువురు ఎంపిటీసీలకు తనతో ఖాళీ చెక్కులను ఇప్పించడం జరిగిందన్నారు. వీటిని అడ్డం పెట్టుకొని జెడ్పీ చైర్మెన్, మాజీ ఏఎంసీ చైర్మెన్ తమను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు తమపై సోషల్ మీడియాలో మహిళ ఎంపిపి అని చూడకుండా పిచ్చిరాతల పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న తదితర వాటిపై విచారించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే..

**-వాహనాల తనిఖీలో ఎస్ఐ రమాకాంత్**

**కోనరావుపేట,ప్రభాతవార్త**



మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని ఎస్ఐ రమాకాంత్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు ఎస్ఐ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్, వాహనాలకు సంబంధించిన పత్రాలను తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావద్దనీ, కుటుంబ సభ్యులకు విషాదాన్ని మిగల్చ వద్దన్నారు. పెండింగ్‌లో ఉన్న ఛాలన్‌లను వెంటనే చెల్లించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## నిమ్మపల్లిలో ఘనంగా పెద్దమ్మ బోనాల వేడుకలు..



**కోనరావుపేట,ప్రభాతవార్త**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో పెద్దమ్మ బోనాల పండుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముదిరాజుల కులస్తుల ఆరాధ్యదైవమైనా పెద్దమ్మ-పెద్దిరాజ్‌ల కల్యాణ మహోత్సవ వేడుకలను పురస్కరించుకోని, ముందస్తుగా ముదిరాజ్‌ల ప్రతి ఇంటి నుంచి బోనం తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆ ప్రాంతమంతా పండుగా వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్,ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ముదిరాజ్‌ల నాయకులు మానుక రాజు,కర్ల రాజేశం,చీకటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బిజెపి అధ్వర్యంలో రైతు దీక్ష**



**పెగడపల్లి - ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం బిజెపి అధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు లక్ష రుణ మాఫీ, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయాలి, ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్న సమస్యలు పరిష్కారించాలి, రైతులకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ నిరాటంకంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు కాకల్ల సతీష్, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, నాయకులు సంకిటి రవీందర్ రెడ్డి, తడగొండ రాజు, పల్లె మోహన్‌రెడ్డి, శేరు అంజయ్య, పెంట నరేందర్, చింతకింది కిషోర్, రమేష్, అంజి , రైతులు తదితరులు ఉన్నారు.

## పాఠశాల వద్ద కుక్కల బెడద..

**-పట్టించుకోని అధికారులు**

**-భయాందోళనలో విద్యార్థులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద కుక్కల బెడద ఎక్కువ అయ్యాయి. నిత్యం వందల సంఖ్యలో పాఠశాలకు విచ్చేసే విద్యార్థులకు కుక్కల బెడద తప్పడం లేదు. పాఠశాల ప్రధాన గేట్ వద్ద కుక్కలు ఉన్నప్పటికీ, వాటిని అక్కడి నుంచి పంపించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇటీవల రాష్ట్ర రాజధానిలో కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన విషయం విధితమే. కాగా అలాంటి మరో ఘటన జరుగకుండా ఉన్నతాధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. పాఠశాల వద్ద ఉన్న కుక్కలు విద్యార్థులకు హానీ తలపెట్టకముందే, వాటిని అక్కడి నుంచి తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తీర్మాణాలను వెంటనే రద్దు చేయాలి

**- మున్సిపల్ కౌన్సిలర్లు**

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**
కోరం లేకుండా చేసిన తీర్మాణాలు చెల్లవని, ఆ తీర్మాణాలను వెంటనే రద్దు చేయాలని హుజూరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... ఈ నెల 6వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశానికి మెజార్టీ కౌన్సిలర్లు హాజరు కాలేదని వారు తెలిపారు. కోరం లేకపోవడం ఆ సమావేశం వాయిదా పడిందన్నారు. ఈ సమావేశాన్ని 216 జీవో ప్రకారం 6 గంటల్లో గానీ, 24 గంటల్లో గానీ నిర్వహించాల్సి ఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ రెండు రోజుల తర్వాత ఈ సమావేశాన్ని నిర్వహించడం ఏంటని వారు ప్రశ్నించారు. అలాగే స్లీపింగ్ మిషన్ కొనుగోలు, డిజిల్ తదితర విషయాలపై కమిషనర్‌ను వివరాలు అడగగా దాటవేసే సమాధానాలు చెప్తున్నారే తప్పా సమాధానం చెప్పడం లేదని వారు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు ముక్క రమేష్, ఫైళ్ల వెంకటరెడ్డి, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉజ్జ నారిన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్ అందజేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ మంథని యూనిట్‌కు చెందిన హోంగార్డు ఆర్.దేవేందర్ నవంబర్ 10, 2022న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సోషల్ సెక్యూరిటీ స్కీంలో భాగంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి చేతుల మీదుగా హోంగార్డు భార్య ఆర్.వరలక్ష్మికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, హోంగార్డ్స్ ఆర్ఐ విష్ణు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఈనెల 12న ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు యొక్క పోస్టర్‌ను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని, కనీసం ఇప్పుడైన ఉద్యమ రథసారథి, సిఎం కేసీఆర్ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మార్చి 12 ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు ప్రతి ఉద్యమకారుడు హాజరు కావాలని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసిన మనం మన కోసం ఒక్కరోజు కేటాయిద్దామని అన్నారు. జిల్లా నుంచి వచ్చే ఉద్యమకారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు మద్దతు ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిగురు రాజేందర్, పెండం చెరలు, చంద్రయ్య, జమీర్, హనుమంతు, మహేందర్, అనిల్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి



జగిత్యాల,ప్రభాతవార్త :

బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జరిగిన క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి నిర్వహించారు.బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి,సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు.సావిత్రిబాయి పూలే భార్యగా మాత్రమే తెలుసు,కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు,నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావుపూలే మొదటి గురువు.తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెరలేపరన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సీపతి రమేష్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారిపడి కార్మికుడికి గాయాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి రాజు అనే గీత కార్మికుడు శుక్రవారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయాలు పాలైన నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు రాజు ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు కొండపాక రమేష్ గౌడ్, గౌడ కులస్తులు కోరుతున్నారు.

# జోడో యాత్ర విజయవంతం చెయ్యండి

## -కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలి

## -టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించనున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భారత్ జోడో పాదయాత్రకు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతానికి గల సలహాలు, సూచనలను కార్యకర్తలకు తెలియజేశారు. ఇట్టి పాదయాత్రకు ప్రతి కార్యకర్త, ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాకీర్, పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దీన్, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్ర నారాయణ, ఎఆర్ అక్బర్, చిన్నరెడ్డి, శ్రీకాంత్, రజియోద్దిన్, రహీం, రాకేష్, అఖిల్, మునీశ్వర్, సల్మాన్, గంగాధర్, ప్రసాద్, నరేష్, ఫక్రోద్దీన్, ఫైసల్, ఫెరోజ్, నరేష్, గిరి, ఆశోక్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు వచ్చిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను హైదరబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన వెంగలాపూర్ మాజీ సర్పంచ్ అనిత-కిషన్ వారి కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇనగంటి తిరుపతి.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల దీక్ష

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రైతు దీక్ష శిబిరాన్ని నిర్వహించి తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో కారణంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని మోర్చా అధ్యక్షులు మందాడి జగ్గారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మందాడి జగ్గారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, ఎంపిటిసి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఎలుకపల్లి సంపత్, యువ మోర్చా మండల అధ్యక్షులు బొడిగ నరేష్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య, రమణారెడ్డి, కొండారెడ్డి, శివారెడ్డి, రాజిరెడ్డి, బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.




# ప్రత్యేక పూజలు చేసిన జూలపల్లి జడ్పిటిసి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామంలో భక్త మార్కండేయ దేవాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది దంపతులైన శివపార్వతుల అనుగ్రహంతోనే ప్రజలందరూ సుఖ సంతోషాలు, పాడి పంటలు, మంచి ఆర్థిక అభివృద్ధితో ఉండాలని కోరుకున్నారు. అలాగే తేలుకుంట గ్రామంలో భక్త మార్కండేయ దేవాలయాన్ని నిర్మించి చక్కగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షులు బొద్దుల నారాయణ, సిరిపురం కనకయ్య, బూర్ల లక్ష్మయ్య , చిప్ప రమేష్, చిప్ప వెంకన్న, చిప్ప శ్రీశైలం, చిప్ప శ్రీకాంత్, వెంగల అంజన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, రైతు బంధు సమితి అధ్యక్షుడు చిగురు రవీందర్ రెడ్డి, శ్యాం, పద్మశాలీ కులస్తులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులను తిడితే పదవులు ఊస్ట్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగులను బహిరంగంగా బూతులు తిడితే ప్రజా ప్రతినిధులు తమ పదవులు కోల్పోతారని గుజరాత్ హైకోర్టు తీర్పు చెప్పిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్ కుమార్ ఉద్యోగుల సమాచారం కోసం తెలిపారు.అలా చేయడం దుష్ప్రవర్తన కింద వస్తుందని,ఈ ఒక్క కారణంతోనే వారిని పదవుల నుంచి తొలగించవచ్చని,ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. లాక్‌డౌన్ సమయంలో మార్కెట్లు మూసి వేయడానికి వెళ్లిన సానిటరీ అధికారిని దుర్భాషలాడిన ఉంజా మున్సిపల్ కౌన్సిలర్‌ను పదవినుండి తొలగించడం సమంజసమేనని ఆ తీర్పులో పేర్కొందని సమాచారం కోసం ఆయన తెలిపారు.

# పాత్రికేయుడు ఉదయన్ ని పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



గత కొంత కాలంగా సర్వేవికల్‌లో ట్యూమర్ తయారై కాళ్ళు పనిచేయక అచేతనావస్త పాలైన జమ్మికుంట కు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఉదయ్ ని శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. వ్యాధి చికిత్స పొంది అయ్యే ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఉదయ్ దీన పరిస్థితి పట్ల ఎమ్మెల్యే చలించారు. మెరుగైన చికిత్స చేయిస్తానని ఉదయ్ కి హామీ ఇచ్చారు. బాధితుడికి తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు.

# ఇంటర్నేషనల్ జీన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంపీపీఎస్ అంబేద్కర్‌నగర్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు సిహెచ్.వర్షిక, ఎం మధుశ్వినీలు ఆరు సంవత్సరాల లోపు విభాగంగా ఫాస్టెస్ట్ మ్యాథమెటికల్ కాల్కులేషన్స్ బ్లైండ్ ఫోల్డెడ్గా కళ్లకు గంతలు కట్టుకొని 55సెకన్లలో 30జమ తీసివేత లెక్కలు సాధించి ఇంటర్నేషనల్ జీన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. అద్దగట్ట అంగుళాయ అబాకస్ శిక్షణను ఈ చిన్నారులు ప్రధానోపాధ్యాయులు గంగాధర్ శిక్షణలో నేడు ప్రపంచ రికార్డునుసాధించారు. చిన్నారుల అద్భుత ప్రదర్శనకు గాను ఇంటర్నేషనల్ జీన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ ప్రతినిధి డాక్టర్ బింగి నరేందర్‌గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ వేణుకుమార్‌లు రికార్డ్స్‌ను, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, సాబీర్‌అలీ, ఎస్ఎంసీ చైర్మెన్ చిట్యాల కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు హరిశ్రీని, సురేందర్, చిరంజీవి, సరిత, నాయకులు ఉయ్యాల నర్సయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి రాజేష్, నాయకులు కిషన్, లక్ష్మణ్, సురేష్, రాజేష్, సాయికృష్ణ, రాము, గణేష్, రాజేందర్, ప్రమోసలు పాల్గొన్నారు.



# హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ తలపెట్టిన హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరుట్ల నియోజకవర్గానికి రానున్నారని, ఈ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోరుట్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్ర ఫర్ చేంజ్‌లో నియోజకవర్గంలోని షుగర్ ఫ్యాక్టరీ, మెట్‌పల్లిలోని మార్కెట్ యార్డ్‌లు సందర్శించి, అయిలాపూర్ గ్రామం నుండి పాదయాత్ర చేపట్టి పట్టణంలోని కొత్తబస్టాండ్ ప్రాంత ంలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొను న్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేష్‌గౌడ్, శంకర్, సంతోష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలుతుందని, రైతు సమస్యలను, సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నరేడ్ల రవీందర్‌రెడ్డి, నాయకులు ప్రకాష్, అంజయ్య, సత్యం, బాపురెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, మహేష్, గంగనర్సయ్య, వినిత్, కిశోర్, మహేష్, తిరుమల్‌రెడ్డి, భూమేశ్వర్ పాల్గొన్నారు.



## ఇసుక రవాణ అనుమతులు రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు వినతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**


చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని ఎల్లమ్మ గడ్డ వాగు నుండి గౌరవెల్లి ప్రాజెక్టుకు ఇసుక తరలింపు, అనుమతులు వెంటనే రద్దు చేయాలంటూ శుక్రవారం రోజున 36 మంది గ్రామస్థులు, రైతులు సంతకాలు చేసిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేసినట్లు బుర్ర శ్రీనివాస్, పిల్లి తిరుపతి, గూళ్ళ రాజు, బోయిని వంశీకృష్ణలు విలేకరులతో తెలిపారు. వీరు మాట్లాడుతూ వాగు నుండి ఇసుక తీయడం వలన సమీప వ్యవసాయ బావుల్లో భూగర్భజలాలు అడుగంటి, భూమిలోకి నీటి పరిమాణం తగ్గిపోవడం వలన భూగర్భజలాలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని, వాగుకు చుట్టు పక్కల గల వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇసుకాసురుల ఆకృత్యాలతో వ్యవసాయ మూలన పడే పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు మా గ్రామ అవసరాలకు కూడా నవాబుపేట గ్రామంలోని ఎల్లమ్మ గడ్డ వాగు నుండి ఇసుక వాడుకోవడం లేదని గ్రామస్థులు అంటున్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఎంపీపీ బైరగోని లావణ్య

**చందుర్తి, ప్రభాతవార్త :**

మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. మండలంలోని రామన్నపేట గ్రామంలో ఉపాధిహామీ ద్వారా రూ.20 లక్షలతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దమ్మ అంజయ్యతో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తుందన్నారు. గ్రామాల్లోని మౌళిక వసతుల కోసం నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సర్పంచులు లింగంపల్లి కరుణాకర్, రాపల్లి గంగాధర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎంపిడివో రవీందర్, ఎపివో ప్రదీప్, నాయకులు దేవయ్య, పోతరాజు నగేష్, తిరుపతి, రవి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్, మానకొండూర్ ప్రభుత్వ బాలిక పాఠశాల, వెల్ది, అన్నారం, పచ్చునూర్ గ్రామాల్లోని ప్రభుత్వ హైస్కూల్లలో చదువుతున్న 202మంది విద్యార్థులకు హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, అర్చన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ వంశీధర్‌రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని కొండపల్కల గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండి సంపత్(55)గుండె పోటుతో శుక్రవారం తెల్లవారు జామున మృతిచెందాడు. గ్రామసర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గట్టు రజితశ్రీధర్‌ముదిరాజ్, ప్రెసిడెంట్ సంపత్, రాయమల్లు, రవి, రాఘవరెడ్డి, గౌడ సంక్షేమసంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, దాసరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతుల సమస్యను పరిష్కరించాలంటూ

**బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దీక్ష**



**ధర్మపురి, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల్ని పరిష్కరించడంలో విఫలమైందంటూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు బందారి లక్ష్మణ్, అప్పం శ్రీనివాస్, తిరుపతి, రమణారెడ్డి, నల్మాస్ వైకుంఠం, బెజ్జారపు లవన్, సంగెపు గంగారాం, పిల్లి శ్రీనివాస్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎంపీపీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని మద్దికుంట గ్రామంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ ఆ దంపతుల సేవలను కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పలువురు పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :
భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయినీ, తొలితరం ఉద్యమ కారిణి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను చందుర్తి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు విశ్వతి లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయినీ, రచయిత్రి సావిత్రి బాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య. కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిని ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల, సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా పూలే దంపతులు విశ్వసించారని, నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని కులతత్వం పురుషాధిక్యం



ఆధ్వర్యంలో కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసని, కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫంగస్ వచ్చిన లడ్డూలను విక్రయిస్తున్న స్వీట్ హౌస్



**– ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు....**

ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ఓ స్వీట్ హౌస్‌లో లడ్డూలను విక్రయించగా అన్ని లడ్డూల్లోను ఫంగస్ కనబడడంతో వినియోగదారుడు అవాక్కయ్యాడు. వెంటనే సంబంధిత అధికారికి ఫోన్‌లో సమాచారం అందించగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని వినియోగదారుడు వాపోయాడు. గతంలోను మండలంలోని ఓ బేకరీలో కర్రీ పఫ్‌లో పురుగులు వచ్చాయని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. కిరాణం షాపుల్లో కాలం చెల్లిన సరుకులను, కూల్ డ్రింక్‌లను అమ్మిన ఘటనలు వార్త కథనాల్లో వచ్చినా సంబంధిత శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటోనని వినియోగదారులు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన సరుకులు, తినుబండారాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో అధికారులు తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని వినియోగదారుడు తెలిపారు.

# చందుర్తిలో వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. నెంబర్ ట్యాంపరింగ్, నెంబర్ ప్లేట్ మార్పు ఇలాంటివి చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, అతి వేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. అలాగే డ్రంక్ అండ్



డ్రైవ్ పరీక్షలు కూడా నిర్వహించారు.

## భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన - బొద్దుల

ఎలిగేడు, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శివ పార్వతుల కళ్యాణం మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్. ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదిదంపతులైన శివుడు పార్వతిల అనుగ్రహంతోని ప్రజలందరూ సుఖ సంతోషాలు పాడిపంటలు మంచి ఆర్థిక అభివృద్ధితో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అలాగే తేలుకుంట గ్రామంలో భక్త మార్కండేయ దేవాలయాన్ని నిర్మించి చక్కగా నిర్వహిస్తున్నటువంటి ఆలయ కమిటీ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బొద్దుల నారాయణ,సిరిపురం కనకయ్య,బూర్ల లక్ష్మయ్య,చిప్ప రమేష్,చిప్ప వెంకన్న,చిప్ప శ్రీశైలం,చిప్ప శ్రీకాంత్,వెంగళ అంజన్న,భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి,శ్యామ్,పద్మశాలి కులస్థులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్,డయల్ 100పై విద్యార్థులకు అవగాహన

బుగ్గారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున సైబర్ క్రైమ్,డయల్ 100పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.స్థానిక ఎస్సై,షీటీం బృందం మాట్లాడుతూ ఆడపిల్లలు ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 వెలిగించుకోవాలని అబ్బాయిలు గంజాయి లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్,ఉపాధ్యాయులు,షీటీం బృందం,సైబర్ క్రైమ్ బృందం పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు



ఎలిగేడు, ప్రభాతవార్త :
ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన ఆకుల మాధవి (కీ.శే.పాపయ్యగౌడ్)ల కూతరు వివాహానికి ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్యగౌడ్ బియ్యం,పెళ్లి కూతరు మానసకు పెళ్లి చీర అందివ్వడం జరిగింది.ట్రస్టు అధ్యక్షుడు సదయ్యగౌడ్ మాట్లాడుతూ 2005 నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్న అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పెద్దుల్ల ఐలయ్యయాదవ్,ఉపసర్పంచ్ చీకటి సంతోష్ కుమార్‌గౌడ్,వార్డు సభ్యులు యాదగిరి వెంకటేష్,గొల్లె చంద్రశేఖర్,బుసారపు రాజయ్య,పూరెల్ల శ్రీనివాస్,రాజయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు విద్యార్థులు అహర్నిశలు కృషి చేయాలి

**ఎంపిపి శంకరయ్య,వైస్ ఎంపిపి సత్యం**

**సమావేశ వేదికపై కప్పు నిర్మాణానికి కృషి చేస్తా**

**గొల్లపల్లి సర్పంచ్ నిశాంత్ రెడ్డి**




గొల్లపల్లి, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా సాంస్కృతిక వీడ్కోలు ఘనంగా జరిగింది.క్రీడా సాంస్కృతిక వీడ్కోలు సమావేశానికి ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల పరిషత్ అధ్యక్షులు నక్క శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యసాధనకు అహర్నిశలు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.వైస్ ఎంపిపి ఆవుల సత్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలన్నారు.సర్పంచ్ నిశాంత్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు అనేక కష్టాలు పడుతూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడానికి కృషి చేస్తున్నారని వారి కష్టాన్ని వృధా పోనీయకుండా ప్రతి విద్యార్థి రాణించాలని అన్నారు.కళాశాల మైదానంలో ఇటీవల నిర్మించిన సమావేశ వేదిక పైకప్పు నిర్మాణానికి తగిన ఆర్థిక సహాయం అందిస్తానని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ నిశాంత్‌రెడ్డి హామీ ఇస్తున్నారని వీలైనంత త్వరగా సభావేదిక పైకప్పును నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానని ఆయన అన్నారు.సభా వేదిక నిర్మాణానికి హామీ ఇచ్చిన సర్పంచ్ నిశాంత్‌రెడ్డికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు.క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎనుగుల మల్లయ్య,భీమ్‌రాజ్‌పల్లి సర్పంచ్ సత్యనారాయణ, రంగధాముని పల్లి ప్రధానోపాధ్యాయులు మధుసూధన్,కళాశాల లెక్చరర్లు రేమిడి మల్లారెడ్డి,తిరుపతిరెడ్డి,వెంకట కృష్ణారెడ్డి, తిరుపతి, బాల రాజు, రాజకుమార్,శ్రీనివాస్,నాగలక్ష్మి,రాంప్రసాద్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీపీ

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మహిళలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో సర్పంచ్ జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల చేతుల మీదుగా శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ జక్కుల రవీందర్ కోరడంతో మంత్రి కేటిఆర్ మహిళా సంఘం భవన నిర్మాణానికి 18 లక్షల రూపాయలను మంజూరు చేశారని పేర్కొన్నారు. మంత్రి కేటిఆర్ గ్రామ మహిళలకు ఇచ్చిన కానుక ఇది అని తెలిపారు. మహిళలంటే ముఖ్యమంత్రి





కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ఎనలేని గౌరవమని వ్యాఖ్యానించారు. మహిళల అభివృద్ధి కోసం అనేక నిధులను కేటాయించి, పావుల వడ్డీకే రుణాలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలందరూ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ బండి దేవదాసు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, ఎంపిటిసి నలువాల రేణుక జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజ్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు బియ్యాల కొండలరావు, సింగిల్విండో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, కేటిఆర్ పీఏ గణరాజ్, కమలాకర్‌రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పల్లెలకు చేరిన రంగనాయక సాగర్ నీళ్లు...

- చెరువులు నిండడంతో రైతుల్లో వెల్లి విరిసిన ఆనందం...
- మత్తడి దూకుతున్న చెరువులు...
- మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

మంత్రి కేటిఆర్ కృషితో రంగనాయక సాగర్ నీళ్లు తంగళపల్లి మండలంలోని పల్లెల్లో ఉన్న చెరువులకు చేరుతున్నాయి. మండుటెండల్లో చెరువులు మత్తడి దూకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నర్సింహులపల్లె గ్రామంలో నర్సింహుల చిన్న చెరువు నిండి మత్తడి దూకి బాలమల్లుపల్లె సోమయి చెరువులోకి నీళ్లు వెళ్తుండడంతో నరసింహులపల్లె గ్రామంలోని నరసింహుల చెరువు మత్తడి దగ్గర స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సరైన సమయంలో వరి పంట పొలాలకు రంగ నాయక సాగర్ నుండి నీళ్లు రావడం సంతోషంగా ఉందన్నారు. వరిపంట పొలాలు బాగా పండుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేసిన స్థానిక ప్రజాప్రతినిధులకు, మంత్రి కేటిఆర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనందరావు, ఎంపిటిసి బైరినేని రాము, బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు బొంగరం జనార్దన్‌రెడ్డి, రెడ్డిమల్ల నర్సయ్య, చెక్కపల్లి లింగారెడ్డి, కొండేటి యాదిరెడ్డి, పతూరి మహిపాల్‌రెడ్డి, మహిమల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతి కోసం పోరాడిన దీశాలి మాతాజీ సావిత్రి భాయి పూలే

జమ్మికుంట, ప్రభాత వార్త:

సావిత్రి బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట పట్టణంలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మహారాష్ట్రలో జన్మించిన సావిత్రిబాయి పూలే 19వ శతాబ్దంలో మహిళా విద్య సాధికారత సాధించడం కోసం కీలక పాత్ర పోషించిన భారతీయ సంఘ సంస్కర, విద్యావేత్త, కవయిత్రి ఆ కాలంలో సావిత్రిబాయి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పూణేలో మొదటి బాలిక పాఠశాల స్థాపించిన ఘనత సాధించిందని, వితంతువులకు విద్యను అందించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. మొట్టమొదటిసారిగా మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రసిద్ధి కెక్కారు. మహిళల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన అభ్యుదయవాది. జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించడం కోసం లింగ సమానత్వం కోసం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించాలని పిలుపునిచ్చారు.



# ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో దళితబంధు ద్వారా మంజూరైన దళితబంధు యూనిట్‌ను ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం దళితబంధును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞథలు తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దళితులందరూ ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య,



బిఆర ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స చైర్మన్ బండి దేవదాస్, నాయకులు అంకారపు రవీందర్, పూర్మాని రామలింగారెడ్డి, పడగల రాజు, బాబు, శంకర్, ప్రశాంత్, కిషన్, కేటిఆర్ పిఏ గన్‌రాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

రుద్రంగి, ప్రభాతవార్త :



ఈ నెల 3న ఆర్థిక ఇబ్బందులతో రుద్రంగి అటవీ ప్రాంతంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన వాసాల నరేష్ కుటుంబాన్ని రుద్రంగికి చెందిన ఎన్నారై సిర్రం అంజయ్య పరామర్శించి మృతుని కుటుంబానికి 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేష్ కుటుంబం పేదరికాన్ని అనుభవిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా చూశానని, తనవంతుగా సాయం చేయాలని ముందుకు వచ్చినట్లు తెలిపారు. మునుముందు మరింత మంది దాతలు ముందుకు వచ్చిన నరేష్ కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని కోరారు.

# సావిత్రిబాయి పూలేకు నివాళి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక చైతన్యం కోసం సావిత్రిబాయి చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. మహిళా జనోద్ధరణకు వారి సేవలను కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వికృతి అంజయ్య, వేములవాడ అర్బన్, రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్వతి తిరుపతి, బొజ్జ కృష్ణ, సిహెచ్.రామచంద్రం, పొన్నం శ్రీనివాస్, కార్యకర్తలు డి.చక్రపాణి, దూస సంతోష్, ఎస్.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, పిఈటి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ప్రారంభం...

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కంటి వెలుగును ఎంపీపీ పడగల మానస శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు ద్వారా కంటి సమస్యలు ఏమున్నా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్శరాములు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పత్రాలు పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :



సూర్యోదయ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ప్రొసీడింగ్ మంజూరు పత్రాలను ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల చేతుల మీదుగా మండలంలోని మహిళా సంఘాలకు శుక్రవారం అందజేశారు. ఈ మేరకు మండలంలోని 906 మహిళా సంఘాలకు డిపిఎం20144000( రెండు కోట్ల ఒక లక్ష నలభై నాలుగు వేలు) వడ్డీలేని రుణాల ప్రొసీడింగ్‌లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుధారాణి, ఎపిఎం, సీసీలు, అన్ని గ్రామాల వివో అధ్యక్షులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆది దంపతుల కళ్యాణం...

**- కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు...**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త :
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రీపార్వతి రాజరాజేశ్వరస్వామివారి కళ్యాణం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలోని కళ్యాణ మండపంలో స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా కళ్యాణతంతు నిర్వహించారు. ఉదయం 10 గంటల 50 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున ఆది దంపతుల కళ్యాణం జరిగింది. దేవస్థానం తరపున ఈవో కృష్ణప్రసాద్, మున్సిపల్ తరపున చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం లోపల, బయట రోడ్లపై ఉండి మైకుల ద్వారా కళ్యాణాన్ని వింటూ శివపార్వతులు ఒకరిపై ఒకరు జీలకర్ర బెల్లం పెట్టుకొని శివున్ని పరిణయమాడారు. కళ్యాణంలో రోడ్లపై అక్షింతలు పడగానే



శివపార్వతులు ఒకరినొకరు తలంబ్రాలు చల్లుకున్నారు. ఆది దంపతుల కళ్యాణంతో వేములవాడ పట్టణంలోని ప్రధాన రోడ్లు, ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి శరభ గజ్జల కార్యక్రమంతో పాటు బలిహారణం చేశారు. అనంతరం ఎనిమిది గంటలకు పెద్ద సేవలో పార్వతి రాజరాజేశ్వరస్వామివార్లను అందంగా అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు. డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.

## నీటికోసం ఇందిరమ్మ కాలనీవాసుల ధర్నా

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని గూడెం గ్రామంలో ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలుపుతూ సిరిసిల్ల ముస్తాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గూడెం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో గత నెల రోజులుగా నీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్నామని ఇందిరమ్మకాలనీలో ఉన్న మంచినీటి ట్యాంకు పరిమాణ సామర్థ్యం చిన్నది కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు నీటి ఇబ్బందులు కలగడంతో కాలనీలోని బోరు మోటారు ద్వారా నీటిని వాడుకునే వాళ్ళమని గత కొద్ది రోజులుగా బోరు మోటార్ కాలిపోయి నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజా ప్రతినిధులకు తెలిపినా మా సమస్యను తీర్చక పోవడంతో ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ధర్నా చేయాల్సి వచ్చిందని ఇందిరమ్మ కాలనీవాసులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాగా ఇట్టి విషయంపై అధికారిని వివరణ కోరగా లో వోల్టేజీ సమస్యతో బోరు మోటార్ తరచూ కాలిపోతుందని ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని విద్యుత్‌శాఖ సిబ్బంది తెలిపారని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఆ కాలనీకి నీరు మొత్తానికే రావడం లేదనడం అవాస్తవం అని మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తున్నామని అయినను ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదనే బోరు మోటార్ ద్వారా కూడా నీటి సరఫరా జరుగుతుందని ఆ బోరు మోటార్ కాలిపోవడం వల్ల ఈ సమస్య తలెత్తి ఉంటుందని వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో వైభవంగా కుంకుమ పూజ, స్వామివారికి మకరతోరణం

జమ్మికుంట, ప్రభాత వార్త:



శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం జమ్మికుంటలో లక్ష్మివారం (శుక్రవారం) ఆలయంలో ఉన్న శ్రీ చక్రానికి ఆలయ అర్చకులు డింగిరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు ఎలుబాక ఫణి శర్మ మంత్రోచ్ఛరణల మధ్య కుంకుమ పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదానంతరం శ్రీశ్రీ. శేముడాం వీరన్న జ్ఞాపకార్థం వారి కుమారులు ముదాం మధు, ముదాం మోహన్, ముదాం శ్రీకాంత్, అదేవిధంగా పొనగంటి శైలజ దంపతులు మూల విరాట్ కు మకరతోరణంతో పాటు నక్షత్ర మంగళహారతి, చిన్న గంటను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, మాగంటి భాస్కర్, ముదాం తిరుపతి, ధరణి మధుకర్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనుగుల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని తనుగుల రాంచందర్ రావు, తనుగుల రాజేశ్వర్ రావు, తనుగుల అప్పారావు, తనుగుల వెంకట్ రమణ రావు అన్నారు. జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో నూతన హనుమాన్ దేవాలయం గుడి కట్టించి గురువారం విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉన్న మూడు గ్రామాల ప్రజలకు భోజనాలు పెట్టించారు. ఈ క్రమంలో దళిత కాలనీ వాసులు, నాడు మీ పెద్దలు అప్పారావు సర్వే నెంబర్ 169/ ఏ లో ఇచ్చిన కొంత భూమిని అక్రమార్కులు కన్నేసి, తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ పట్టా పొందారని కాలనీ వాసులు వారికి వివరించారు. సంబంధిత భూ రికార్డు పత్రాలను అందజేయగా రాంచందర్ రావు, కుటుంబ సభ్యులు పరిశీలించారు. అనంతరం టిఆర్‌కె రావు, తనుగుల జితేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.... తమ పెద్దలు నిరుపేద కుటుంబాల శ్రేయస్సు కోరి తమ సొంత భూమిని ఇండ్ల స్థలాలు కోసం బహుకరంగా కేటాయించారని, దానిని దళారులు అడ్డదారిలో పట్టా మార్పిడి చేసుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంతో మాట్లాడి అక్రమ పట్టాను రద్దు చేయించి దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే మళ్ళీ కుటుంబ సభ్యులతో వచ్చి పట్టా పాస్ బుక్‌ను అందజేస్తానని టిఆర్‌కె రావు, జితేందర్ రావు తెలిపారు. గ్రామ అభివృద్ధికిసహకరిస్తామని తనుగుల గ్రామానికి తనుగుల వంశం అండగా ఉంటుందని తనుగుల జితేందర్ రావు అన్నారు.

## వివాహ దినోత్సవం పురస్కరించుకొని పండ్ల పంపిణీ

రామగిరి, మార్చి10, ప్రభాతవార్త
మండలంలోని సింగరేణి సంస్థలో ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తు రమేష్ దంపతుల 24వ వివాహ వార్షికోత్స దినోత్సవం సందర్భంగా శుక్రవారం టీబీజీకేఎస్ నాయకులు వేడుకల్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా అంతక ముందు పలువురు పేదల ప్రజలకు పండ్లను బత్తుల రమేష్ దంపతులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, జీయం కమిటీ సభ్యులు పర్శ బక్కయ్య, కల్వచర్ల మాజీ సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ యువ నాయకులు బురుగు రాజుగౌడ్, తదితరులు శుభాకాంక్షలను తెలిపారు

## ప్రభుత్వ కళాశాలకు 30 డెస్క్ బెంచీల అందజేత

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు గాను రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి మిట్టపల్లి లక్ష్మినారాయణ ఆయన కుమారుడు సంతోష్‌లు 30 డెస్క్ బెంచీలను సమకూర్చారు. ఈ మేరకు శుక్రవారం లక్ష పదివేల విలువ గల బెంచీలను కళాశాల ప్రిన్సిపాల్ కు అప్పగించారు. ఈ సందర్భంగా కళాశాలకు డెస్క్ బెంచీలను విరాళంగా అందజేసిన దాత మిట్టపల్లి లక్ష్మినారాయణ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి రూ. 2 లక్షల ఎల్‌వోసి అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్డులో ఉంటున్న చెట్టుపల్లి విద్యాసాగర్ అనే యువకుడు ఇటీవల కిడ్నీ వ్యాధితో అనారోగ్యం పాలుకాగా, ఆయన కు ఖరీదైన వైద్య చికిత్స కోసం బాధితులు చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ను సంప్రదించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రవిశంకర్ బాధితుడికి నిమ్స్‌లో వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి రూ. 2 లక్షల ఎల్‌వోసి ని మంజూరు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే అందజేసిన ఎల్‌వోసి ని శుక్రవారం మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్ పాల్గొన్నారు.

## ఆడపిల్ల పెళ్లికి ఆసరాగా లగిశెట్టి శ్రీనివాస్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన కొండం సులోచన-కీర్తిశేషులు బాలరాజుగౌడ్ రెండవ కూతురు రజిత వివాహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీనివాసచారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు లగిశెట్టి శ్రీనివాస్ ఆసరాగా నిలిచి పుస్తె, మట్టెలు అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు లగిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, స్థానిక నాయకులు పల్లె తిరుపతిగౌడ్, వెంకటేష్‌గౌడ్, జలంధర్‌గౌడ్, సాయి, రామచంద్రంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 13మందికి కారుణ్య నియామక పత్రాల అందజేత

రామగిరి, మార్చి10, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎలోని 13మందికి కుటుంబాల సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను ఆర్జీ3 ఎస్‌ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా జీయం మాట్లాడుతూ ప్రతి కార్మికుడు తమకు కేటాయించిన పని స్థలాల్లో నిరంతరంగా రక్షణ సూత్రాలను పాటిస్తూ, క్రమశిక్షణతో విధులను నిర్వహించాలన్నారు. కారుణ్య నియామకాల పత్రాలను అందుకున్న 11గురిలో ఇద్దరు అమ్మాయిలున్నారు. ఈకార్యక్రమంలో గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, తదితరులున్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీ నృసింహుని ఉత్తర దిగ్యాత్ర





**ధర్మపురి, ప్రభాతవార్త :** బహోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర దిగ్యాత్ర కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులను దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై ఆశీనులను చేశారు. వేదపండితులు, అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలతో స్వామివారిని దేవాలయం నుండి ఊరేగింపుగా ఉత్తరం వైపున గల ఉసిరిక చెట్టు వద్దకు వెళ్లారు. ఉసిరిక చెట్టు కింద ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారిని ఆశీనులను చేశారు. మరోసారి వేదపండితులు, అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులతో పాటు మరికొందరు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని తిరిగి దేవాలయానికి తీసుకువచ్చారు. మార్గమధ్యలో మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను
# కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హైదరాబాద్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం కెసిఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర స్థాయి, డిసిసిబి చైర్మన్లతో జరిగిన బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కోరుకంటి చందర్ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుని హోదాలో పాల్గొన్నారు. ఈ ఏడాదే శాసన సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనే విషయమై ముఖ్యమంత్రి కెసిఆర్ దిశా నిర్దేశం చేయగా, సమావేశం అనంతరం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంత్రి కెటిఆర్‌ను కలిసి రామగుండం నియోజక వర్గ పర్యటనకు రావాలని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే తాను రానున్న తేదీని తెలుపుతానని ఎమ్మెల్యే చందర్ హామీ ఇచ్చారు.

# కంటి వెలుగును ప్రజలు, అధికారులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోండి

- జిల్లా పోలీస్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని
- ప్రారంభించిన జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** కంటి వెలుగును ప్రజలు,అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు ప్రారంభించిందని,ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని నేటి నుండి రెండురోజుల పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులపై ఎస్పీ సంబంధిత అధికారులను,కంటి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అంటారు.మనకున్న అన్ని అవయవాల్లో కళ్లు అత్యంత ప్రాధాన్యతమైనవని అలాంటి కళ్లకు ఏదైనా సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులకు చూపించుకోవాలని సూచించారు.ఈ యొక్క కంటి సమస్యలపై చాలామంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని,ఈ సమస్యలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమాజంలోని ప్రజలకు కంటి సమస్యలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.ముఖ్యంగా వాహనాలు నడిపేవారు,40 సంవత్సరాల పైబడిన వారు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తి గత శ్రద్ధ అవసరమని ముఖ్యంగా కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దని,ముఖ్యంగా సిబ్బంది,వారి కుటుంబాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని ఎస్పీ సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ యొక్క కంటి వెలుగు కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్‌కు జిల్లా డిఎమ్ అండ్ ఎచ్‌వోకు వైద్యులకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రకుమార్, డిఎమ్ అండ్ ఎచ్‌వో శ్రీధర్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్‌రాజు, మల్లయ్య,సరిలాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్ పాటు ఇతర పోలీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు గిర్దవార్ల బదిలీ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఇద్దరు గిర్దవార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 1గా విధులు నిర్వహిస్తున్న పి.సంపత్ కుమార్‌ను రామగుండం తహశీల్దార్ కార్యాలయంలోని గిర్దవార్ 2 స్థానాన్ని బదిలీ చేశారు. అదేవిధంగా రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 2గా పని చేస్తున్న జి.రమ్యశ్రీని రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో గిర్దవార్ 1గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగాల
# క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంకు సంబంధించి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని న ఛాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ పరుశరాం గౌడ్, జిల్లా కార్యదర్శి దుర్గం రాజయ్య, సహాఅధ్యక్షుడు జంపయ్య, కోశాధికారి అఫ్రోజ్ ఖాన్, పబ్లిసిటీ సెక్రటరీ ఆడేపు హనుమంతు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జక్కుల తిరుపతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనులను
# పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తుర్కపల్లె, సేవాలాల్ తండా గ్రామాల్లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ తుర్కపల్లె గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇరవై డబుల్ బెడ్‌రూం ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇంకా నిర్మాణం మొదలు పెట్టని వారికి త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం సేవాలాల్ తండాలో నిర్మాణ దశలో ఉన్న పది ఇళ్లను పరిశీలించి మిగతా వాటిని తక్షణమే మొదలు పెట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. అందుబాటులో ఉన్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ తెలిపారు. బిల్లులు వెంటనే మంజూరు చేస్తామని ఇంటి నిర్మాణం కోసం అవసరమైతే స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు లోను తీసుకునే అవకాశం .కల్పిస్తామని చెప్పారని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కాశోల్ల పద్మ దుర్గా ప్రసాద్, శ్రీనివాస్, రెవెన్యూశాఖ అధికారులు, రోడ్ల భవనాల శాఖ అధికారులు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకతతో విధులు నిర్వహించాలి : సీపీ రెమా రాజేశ్వరి

- వర్టికల్ విభాగంలో రామగిరి ఎస్సై రవి ప్రసాద్‌కు బహుమతి

**రామగిరి, మార్చి10, ప్రభాతవార్త:** పోలీసు అంటే ప్రజలకు భరోసా, ధైర్యం మన నిరంతర విధుల నిర్వహణలో పారదర్శకత అవసరమని రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగుండం కమిషనర్ రేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సంబంధిచి ఎన్‌టీపీసీ మిలియం హాల్ బెస్ట్ ఫంక్షనల్ వర్టికల్ కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ రెమా రాజేశ్వరి మాట్లాడారు. పోలీస్ అంటే ప్రజలకు ధైర్యం, భరోసా అని అన్నారు. అందుకోసం ప్రతీ పోలీస్ పారదర్శకతతో విధులు నిర్వహించాలన్నారు. పోలీసులకు ప్రజల్లో మరింత విశ్వాసం కలిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం వర్టికల్ విభాగంలో ప్రతిభ కనబర్చిన కమిషనర్ రేట్‌లోని వివిధ పోలీస్ హౌస్ ఆఫీసర్లను ఉత్తమ ఆఫీసర్లుగా గుర్తించి బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా రామగిరి మండలంలోని పోలీస్ స్టేషన్ ఎస్సై కటికే రవిప్రసాద్ ఉత్తమ ఆఫీసర్‌గా ఎంపికవ్వడంతో ఆయనకు సీపీ ప్రశంస పత్రంను (బహుమతిని) అందజేశారు. ఈసందర్భంగా సీపీ విధుల్లో మరింత చురుకుగా పనిచేస్తూ శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ఎస్సై ప్రశంసపత్రం అందుకున్న సందర్భంగా రామగిరి పోలీస్ స్టేషన్ ఏఎస్సై, కానిస్టేబుల్స్ సంతోషం వ్యక్తం చేశారు.



## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ నేతల ఘన స్వాగతం

**వెల్గటూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పది రోజుల పాటు అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని శుక్రవారం స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ధర్మపురి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలు,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,చల్లురి రామచంద్రంగౌడ్,బలరాంరెడ్డి,యేలేటి కృష్ణరెడ్డి,గూడ రాంరెడ్డి,మారం జలేంధర్‌రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్,కొప్పుల సురేష్,సప్ప తిరుపతి,ఆగండ్ల గంగయ్య,సోషల్ మీడియా వారియర్స్ చొప్పదండి సురేంధర్,దేవి నళినికాంత్,దేవి వంశీ,దేవి అజయ్,మహిపాల్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

